హైదరాబాద్ శనివారం 28-2-2026 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93 • Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001. సంపుటి :32 సంచిక:166 పేజీలు:6 వెల: రూ.1/-


## మావోయిస్టుల లొంగుబాటు పాలసీపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక హామీ

హైదరాబాద్, ఫిబ్రవరి 27:మావోయిస్టుల అగ్రనేతలతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (అఓ ఖీవలజీనిబిష్ట్ర ఖీవటటఎ) ఇవాళ(శుక్రవారం) సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ క్రమంలో మావోయిస్టుల లొంగుబాటు పాలసీపై సీఎం చర్చించారు. ఈ సందర్భంగా ఒక్కొక్కరిని పలకరించారాయన. మావోయిస్టుల పునరావాసంపై హామీ ఇచ్చారు. లొంగిపోయిన మావో నేతలపై ఉన్న రివార్డును వెంటనే అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అనుమతిస్తే జైల్లో ఉన్న మావోయిస్టులను కలుస్తామని మావోయిస్టు నేతలు పేర్కొన్నారు.

అలాగే , లొంగిపోయిన మావోయిస్టుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. లొంగిపోవటానికి చొరవ చూపిన ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌కి మావోయిస్ట్ నేతలు ధన్యవాదాలు తెలిపారు. చట్టప్రకారం పునరావాసం, రక్షణ పరమైన సహకారం తమ ప్రభుత్వం అందిస్తుందని భరోసా కల్పించారు. మావోయిస్టుల లొంగుబాటుపై తెలంగాణ అసెంబ్లీలో ప్రకటన చేస్తానని తెలిపారు. మావోయిస్టులతో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు బాగున్నాయని మావోయిస్టులు అన్నారు. ఈ ప్రభుత్వ లొంగుబాటు పాలసీ బాగుందని సీఎంకు మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ తెలిపారు. తమ భవిష్యత్ ప్రణాళికలపై సీఎం రేవంత్‌రెడ్డికి మావోయిస్టు అగ్రనాయకులు వివరించారు.

## కోల్‌కతాలో భారీ భూకంపం..

## భయంతో ఇళ్లను వీడిన జనం



కోల్‌కతా, ఫిబ్రవరి 27: పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో భారీ భూకంపం సంభవించింది. శుక్రవారం మధ్యాహ్నం 1:22 గంటల సమయంలో రిక్టర్ స్కేల్‌పై 5.5 తీవ్రత నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ (ఎన్‌సీఎస్) తెలిపింది. భూకంప కేంద్రం బంగ్లాదేశ్‌లో ఉన్నట్లు పేర్కొంది. పది కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించినట్లు వెల్లడించింది. భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు సమీపంలోని పలు జిల్లాలపై భూకంపం ప్రభావం ఉన్నట్లు వివరించింది.

కాగా, కోల్‌కతాలోని పలు ప్రాంతాల్లో భూప్రకంపనలు సంభవించాయి. పలు ఇళ్లల్లోని సామాన్లు, ఫ్యానులు ఊగిపోయాయి. భయాందోళన చెందిన జనం ఇళ్లు, భవనాలు, కార్యాలయల నుంచి బయటకు పరుగులుతీశారు. కోల్‌కతాలో భూకంపం వల్ల ఎంత నష్టం జరిగింది అన్నది ఇంకా తెలియలేదు. ఈ భూకంపానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

## సౌందరరాజన్ మరణం హైందవ ఆధ్యాత్మిక రంగానికి తీరని లోటు : కేసీఆర్

హైదరాబాద్ : తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన చిలుకూరి బాలాజీ దేవస్థానం ప్రధాన అర్చకులు సౌందరరాజన్ మరణం పట్ల తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. సామాజిక విలువలకు ప్రాధాన్యతనిస్తూ, తనదైన శైలిలో దైవ సేవ చేయడం ద్వారా, సౌందరరాజన్ 'ప్రజా పూజారి' గా ప్రసిద్ధి గాంచారని అన్నారు.

ప్రజా జీవనంలో భాగమైన హిందూ మత సాంప్రదాయ విలువలను విశదీకరిస్తూ, సమానత్వ భావనతో ప్రజలకు ఆధ్యాత్మిక సేవను అందిస్తూ, స్వామి భక్తులతో పాటు సభ్య సమాజ గౌరవాన్ని పొందిన అరుదైన పూజారి సౌందరరాజన్ అని కొనియాడారు. వారు అనుసరించిన ఆధ్యాత్మిక విధానాలు భవిష్యత్‌లో అర్చక సేవను వృత్తిగా ఎంచుకునే యువతకు ఆదర్శనీయమని కేసీఆర్ పేర్కొన్నారు.

ఆయన మరణం హిందూ ఆధ్యాత్మిక రంగానికి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. సౌందరరాజన్ మరణంతో శోకతప్తులైన కుటుంబ సభ్యులకు, భక్తులకు, అభిమానులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ప్రచండ్ హెలికాప్టర్‌లో విహరించిన రాష్ట్రపతి ముర్ము



న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 27:రాష్ట్రపతి ద్రౌపది ముర్ముఇవాళ లైట్ కంబాట్ హెలికాప్టర్ ప్రచండ్‌లో విహరించారు. సుమారు 25 నిమిషాల పాటు ఆమె సోర్టీ నిర్వహించారు. భారత్, పాకిస్థాన్ బోర్డర్‌లో ఉన్న జైసల్మేర్ జిల్లాలో ముర్ము విహరించారు. జైసల్మేర్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ నుంచి హెలికాప్టర్ టేకాఫ్ తీసుకున్నది. టేకాఫ్‌కు ముందు ఆ హెలికాప్టర్ గురించి రాష్ట్రపతి ముర్ముకు కెప్టెన్ బ్రీఫింగ్ ఇచ్చారు. కాక్‌పిట్ నుంచి ఆమె చేతులు ఊపారు. సైనిక దళాల సుప్రీం కమాండర్ హోదాలో ముర్ము విహరించారు.

స్వయం సమృద్ధికి శక్తివంతమైన సంకేతంగా ప్రచండ హెలికాప్టర్ నిలుస్తుందని, జైసల్మేర్ జిల్లాలో విహరిస్తున్నానని, మన వీరోచిత సైనికులకు హృదయపూర్వక (గ్రీటింగ్స్) చెబుతున్నానని ముర్ము ఆ హెలికాప్టర్ కాక్‌పిట్ నుంచి సందేశం వినిపించారు. సైనికులకు సెల్యూట్ చేస్తున్నానని, జై హింద్, జై భారత్ అని ఆమె అన్నారు. పోఖ్రాన్ ఫైరింగ్ రేంజ్ సమీపంలో హెలికాప్టర్ చక్కర్లు కొట్టింది. ఇక్కడే ఇవాళ సాయంత్రం వాయు శక్తి పేరుతో విన్యాసాలు నిర్వహించనున్నారు.

ఇవాల్టి సోర్టీతో యుద్ధ హెలికాప్టర్‌లో ప్రయాణించి తొలి భారత రాష్ట్రపతిగా ముర్ము రికార్డు క్రియేట్ చేశారు. గత ఏడాది అక్టోబర్‌లో ఆమె అంబాలా ఎయిర్ ఫోర్స్ స్టేషన్ నుంచి రఫేల్ యుద్ధ విమానంలో విహరించిన విషయం తెలిసిందే. 2023 ఏప్రిల్‌లో ఆమె సుఖోయ్-30 ఎంకేఐ ఫైటర్ ప్లేన్‌లో ఎగిరారు.

## ఫ్లైఓవర్ నిర్మాణంతో ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం: సీపీ సజ్జనార్

హైదరాబాద్, ఫిబ్రవరి 27: బంజారాహిల్స్ రోడ్ నెంబర్-2లో పార్క్ హయత్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఫ్లై ఓవర్ నిర్మాణ పనులని మేఘా నిర్మాణ సంస్థ ప్రారంభించింది. ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు ప్రారంభమైన ప్రాంతాన్ని హైదరాబాద్ సీపీ సజ్జనార్ పరిశీలించారు. సీపీ సజ్జనార్‌తో పాటు ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ నిర్మాణ సంస్థ ప్రతినిధులు పరిశీలించారు. ఫ్లైఓవర్ నిర్మాణ పనులు ప్రారంభమైన సందర్భంగా ఈరోజు(శుక్రవారం) నుంచి పలుమార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ సందర్భంగా సీపీ సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. H-CITI లో భాగంగా కేబీఆర్ పార్క్ చుట్టూ ఏడు ఫ్లైఓవర్లు, ఏడు అండర్ పాసుల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. ఈ రోజు పనులు మొదలయ్యాయని పేర్కొన్నారు.

ఇవాళ నుంచి నిర్మాణ పనుల కారణంగా ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని సీపీ సజ్జనార్ చెప్పుకొచ్చారు. ఇప్పటికే వాహనదారులకు పలు సూచనలు చేశామని అన్నారు. రెండు సంవత్సరాల్లో నిర్మాణ పనులు పూర్తి చేయాలని ప్లాన్ చేశామని తెలిపారు. నిర్మాణ సమయంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్లాన్ చేశామని చెప్పుకొచ్చారు. ఫ్లైఓవర్ నిర్మాణ సమయంలో ప్రజలు సహకరించాలని కోరారు. వివిధ ప్రాంతాల్లో నిర్మాణ పనులు దశల వారీగా జరుగుతాయని వెల్లడించారు. రాత్రి వేళ ఎక్కువగా పనులు చేయాలని నిర్మాణ సంస్థలను కోరామని అన్నారు. బేస్‌మెంట్ పూర్తి అయితే తర్వాత ట్రాఫిక్ ఆంక్షలు సవరించే అవకాశం ఉంటుందని తెలిపారు. 7 అండర్ పాసులు, 7 ఫ్లై ఓవర్లు అందుబాటులోకి వస్తే ఆయా రోడ్లు సిగ్నల్ ఫ్రీగా మారుతాయని హైదరాబాద్ సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

### అండర్ పాసుల నిర్మాణం ప్రారంభం: జోయల్ డేవిస్

H-CITI లో భాగంగా ఇవాళ నుంచి కేబీఆర్ పార్కు చుట్టూ 7 ఫ్లై ఓవర్లు, ఏడు అండర్ పాసుల నిర్మాణం ప్రారంభమైందని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ తెలిపారు. ఈ సందర్భంగా ఏబీఎన్ మీడియాతో మాట్లాడారు. ఇవాళ(శుక్రవారం) నుంచి ఈ పనులు మొదలయ్యాయని వివరించారు. నిర్మాణ పనులను దృష్టిలో ఉంచుకొని వాహనదారులకు ట్రాఫిక్ అడ్వైజరీ జారీ చేశామని అన్నారు.

పంజాగుట్ట నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వైపు వెళ్లే వాహనాలు శ్రీనగర్ కాలనీ, ఇంద్రానగర్ బస్తీ మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వెళ్లాలని జోయల్ డేవిస్ సూచించారు. మాసబ్ ట్యాంక్ నుంచి కేబీఆర్ పార్కు మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వెళ్లే వాహనాలు రోడ్ నెంబర్- 45 మీదుగా వెళ్లాలని అన్నారు. రెండున్నర నెలలపాటు బంజారాహిల్స్ రోడ్ నెంబర్-2లో పిల్లర్స్ పనులు కొనసాగుతాయిని వివరించారు.

రెండున్నర నెలల పాటు కొంత ట్రాఫిక్ సమస్య ఉంటుందని.. పరిస్థితులను బట్టి ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని వెల్లడించారు. పీక్ అవర్స్‌లో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని తెలిపారు. నిర్మాణ పనులు ప్రారంభమైనందున వాహనదారులు పోలీసులకు సహకరించాలని జోయల్ డేవిస్ కోరారు.

## కోర్ అర్బన్ రీజియన్ అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం



హైదరాబాద్, ఫిబ్రవరి 27:శానిటేషన్, దోమల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. మున్సిపల్ అధికారులు మార్క్ చేసిన చోటనే చెత్త వేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇవాళ (శుక్రవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు.

ఎప్పటికప్పుడు పనులు పూర్తి చేసేందుకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. కోర్ అర్బన్ రీజియన్‌లో ఉన్న అన్ని స్ట్రీట్‌లైట్స్‌కు ప్రత్యేక నెంబర్ ఇచ్చి డ్యాష్ బోర్డుకు కనెక్ట్ చేయాలని సూచించారు. టెక్నాలజీ ద్వారా సమస్య తలెత్తిన చోట వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

CURE పరిధిలో ఫుడ్ సేఫ్టీకి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.

హోటల్స్‌లోని కిచెన్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని దిశానిర్దేశం చేశారు.

తరచూ తనిఖీలు నిర్వహించడంతో పాటు ప్రత్యేక మానిటరింగ్ వింగ్ ఎప్పటికప్పుడు పరిశీలించేలా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్దేశించారు. హోటల్స్‌కి రేటింగ్, సర్టిఫికేట్ ఇచ్చే విధానాన్ని పరిశీలించాలని సూచించారు. ఫైర్ సేఫ్టీ విషయంలో అడ్వాన్స్‌డ్ ఎక్విప్‌మెంట్ వినియోగించాలని మార్గనిర్దేశం చేశారు. నగరంలోని సిగ్నల్ జంక్షన్స్, సర్కిల్స్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేసి వర్షపు నీటిని ఒడిసి పట్టాలని సూచించారు. ఇందుకు ముందుగా కొన్ని ఏరియాలను గుర్తించి పైలట్ ప్రాజెక్టుగా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలిని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

## తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త... రూ.745 కోట్ల పెండింగ్ బిల్లుల విడుదల!

హైదరాబాద్, ఫిబ్రవరి 27:రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వంతీపి కబురు అందించింది. గత కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల ఆర్థిక బకాయిల విషయంలో డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం నాడు ఆయన ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ అధికారులు రూ.745 కోట్ల పెండింగ్ బిల్లులను విడుదల చేశారు. గతంలో ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపిన తర్వాత పెండింగ్ బిల్లులను విడతల వారీగా క్లియర్ చేస్తామన్న హామీని ప్రభుత్వం నిలబెట్టుకుంది.

ప్రభుత్వం విడుదల చేసిన రూ.745 కోట్లతో ఉద్యోగులకు పెద్ద ఊరట లభించినట్లయింది. కేవలం ఉద్యోగులకే కాకుండా, గ్రామాల్లో అభివృద్ధి పనులు, పెండింగ్ బిల్లుల కోసం ప్రభుత్వం అదనంగా రూ389 కోట్లను ఆర్థిక శాఖ విడుదల చేసింది. ఈ నిధుల విడుదల ద్వారా గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పనులు వేగవంతం కావడంతో పాటు, ఎంతోమంది ఉద్యోగుల ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతాయని అంటున్నారు.

## పాక్‌పై ఆత్మాహుతి దాడులు.. 'సూసైడ్ స్క్వాడ్' సిద్ధమన్న ఆఫ్ఘనిస్తాన్



న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 27: ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ మధ్య యుద్ధం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఆఫ్ఘనిస్తాన్‌లోని కీలక స్థావరాలపై పాకిస్తాన్ వైమానిక దాడులు చేస్తోంది. నేరుగా 'ఓపెన్ వార్' అంటూ ప్రకటించింది. ఈ నేపథ్యంలో పాక్‌ను ధీటుగా ఎదుర్కొనేందుకు ఆఫ్ఘనిస్తాన్ ఆత్మాహుతి దాడులకు సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది. దీనికోసం ప్రత్యేకంగా సూసైడ్ స్క్వాడ్‌ను ఆఫ్ఘన్ సిద్ధం చేసిందని స్థానిక మీడియా పేర్కొంది.

బెల్టు బాంబులు, కారు బాంబులతో తమ ఆత్మాహుతి దళం సిద్ధంగా ఉందని, పాక్‌లోని కీలక స్థావరాలపై దాడులు చేస్తామని వెల్లడించింది. తాలిబన్ల అగ్రనేత హమ్దుల్లా ఫిత్రాత్ మాట్లాడుతూ పాకిస్తాన్ సరిహద్దులోని దురంద్ లైన్ వద్ద పక్తియా, పక్తికా, ఖోస్ట్ ప్రాంతాల్లో తమ సైన్యం దాడులు చేస్తోందన్నారు. మరోవైపు పాకిస్తాన్ కీలక పట్టణాలైన ఇస్లామాబాద్, అబోటాబాద్, నౌషేరా, జమ్రుద్ ప్రాంతాలపై తమ వాయుదళం వైమానిక దాడులు చేసిందని ఆఫ్ఘనిస్తాన్ రక్షణశాఖ వెల్లడించింది. ఈ రోజు మధ్యాహ్నం 12 గంటల సమయంలో దాడులు చేసినట్లు తెలిపింది. ఉదయం తమ దేశంలోని కాబూల్, కాందహార్ వంటి పట్టణాలపై దాడులు చేసినందుకు ప్రతీకారంగా తాము కూడా పాకిస్తాన్‌లోని స్తావరాలపై దాడులు చేసినట్లు ఆఫ్ఘన్ రక్షణ శాఖ పేర్కొంది.

ఈ దాడులకు సంబంధించి 133 మంది ఆఫ్ఘన్ తాలిబన్లను అంతమొందించామని, 200 మందికి పైగా ఆఫ్ఘన్లు గాయపడ్డారని పాక్ పేర్కొంది. అయితే, తమ దాడుల్లో 55 మంది పాకిస్తాన్ సైనికులు మరణించారని, 19 సైనిక పోస్టులను స్వాధీనం చేసుకున్నామని ఆఫ్ఘనిస్తాన్ ప్రకటించింది. ఇరువైపులా దాడులు, ప్రతిదాడులు కొనసాగుతున్నాయి. ఆఫ్ఘనిస్తాన్‌లోని సైనిక స్తావరాలతోపాటు సాధారణ ప్రజలపై కూడా పాక్ దాడులు చేస్తోంది. 22 ఆఫ్ఘన్ మిలిటరీ క్యాంపులపై పాక్ దాడి చేసింది. ఈ నేపథ్యంలో పాకిస్తాన్‌తో చర్చలు జరపాలని ఆఫ్ఘనిస్తాన్ భావిస్తోంది.

## ఆటోలో వెళ్తున్న నేపాల్ మహిళ.. డ్రైవర్‌తో సహా ముగ్గురు సామూహిక అత్యాచారం

చండీగఢ్, ఫిబ్రవరి 27: నేపాల్‌కు చెందిన మహిళ తన ఫ్రెండ్‌ను కలవలేకపోవడంతో నిరాశ చెందింది.

మద్యం సేవించిన ఆమె ఆటోలో ప్రయాణించింది. ఈ నేపథ్యంలో ఆటో డ్రైవర్, మరో ఇద్దరు ఆ మహిళపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. హర్యానాలో ఈ సంఘటన జరిగింది. నేపాల్ పౌరురాలైన 26 ఏళ్ల మహిళ కురుక్షేత్రలో నివసిస్తూ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్నది. ఫిబ్రవరి 24న ఫ్రెండ్‌ను కలిసేందుకు గురుగ్రామ్ చేరుకున్నది. ఫ్రెండ్‌ను కలవలేకపోవడంతో నిరాశ చెందిన ఆమె మద్యం సేవించింది.

కాగా, నేపాల్ మహిళ కురుక్షేత్రకు తిరిగి వెళ్లేందుకు ఆటోలో ప్రయాణించింది.

అయితే ఆమె మద్యం మత్తులో ఉండటాన్ని డ్రైవర్, ఆటోలోని వ్యక్తులు గమనించారు. నహర్‌పూర్ రూపా ప్రాంతంలోని ఒక గదికి ఆ మహిళను తీసుకెళ్లారు. అక్కడ ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు.

మరోవైపు స్పృహలోకి వచ్చిన తర్వాత తనపై లైంగిక దాడి జరిగినట్లు నేపాల్ మహిళ గ్రహించింది.

స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆటో డ్రైవర్‌ను బుధవారం రాత్రి అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న మిగతా ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.




# అరుదైన వ్యాధులతో బాధపడుతున్న మిలియన్ల ప్రజలు

## (28 ఫిబ్రవరి "అరుదైన వ్యాధుల దినం" సందర్భంగా)

ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరణ ప్రకారం, మహమ్మారి తరహా ప్రమాదకరమైన వ్యాధులను "అరుదైన వ్యాధులు" లేదా "రేర్ డిసీజెస్" అని పిలుస్తారు. ప్రతి పది వేల మందిలో దాదాపు పది వరకు అరుదైన వ్యాధులతో బాధ పడుతున్నట్లు గమనించారు. అరుదైన వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఫిబ్రవరి చివరి రోజున అనగా 28 ఫిబ్రవరి 2026న నిర్వహించడం జరుగుతున్నది. అరుగైన వ్యాధిగ్రస్తులకు భరోసా కల్పించడంతో పాటు వాటి నిర్ధారణ, చికిత్సల గూర్చి చర్చించడం జరుగుతుంది.

అరుదైన వ్యాధుల దినాన్ని వందకు పైగా దేశాలు నిర్వహిస్తూ వాటి పట్ల అవగాహనలు, పరిశోధనలు, నిర్ధారణలు, చికిత్సలు, పాలసీ నిర్ణయాలు చేయడం కొనసాగుతుంది. అధిక అరుదైన రోగాలకు సరైన చికిత్సలు లేవు. రోగ లక్షణాలను బట్టి ఉపశమన చికిత్సలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి.

### అరుదైన వ్యాధులు:

ప్రపంచవ్యాప్తంగా ఉన్న 6000 అరుదైన వ్యాధులు ఉన్నాయి. దాదాపు 300 మిలియన్ల అరుదైన వ్యాధిగ్రస్తులు ఉన్నారని, ఈ వ్యాధుల్లో 72 శాతం వరకు క్రోమోజోములకు సంబంధించినవే అని తెలుస్తున్నది. అరుదైన వ్యాధుల జాబితాలో నాడీ, నాడీ కండర, జీర్ణక్రియ, క్రోమోజోమ్, చర్మ, ఎముకల, అస్థిపంజర, గుండె, రక్తం, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, ఇతర శరీర అవయవాలు లేదా వాటి వ్యవస్థలను ప్రభావితం చేసే రోగాలను వస్తాయి. అరుదైన వ్యాధులకు సూచించడానికి గులాబీ, ఆకుపచ్చ, నీలం రంగుల బ్యాడ్జిలు లేదా లైట్లు ఉపయోగిస్తారు. భారత్‌కు సంబంధించిన స్వచ్ఛంద సంస్థ అధ్యయనం ప్రకారం, ఇండియాలో దాదాపు 263 అరుదైన రోగాలు ఉన్నాయని, ఏడాదికి కనీసం 5,000 మంది వీటి బారిన పడుతున్నారని తేలింది. ముఖ్యమైన అరుదైన వ్యాధుల్లో అకాంతోసైటోసిస్ కొరియా, అచలేసియా కార్డియా, ఆక్రోమెసోమెల్క్ డిస్ప్లాజియా, అక్యూట్ ఇన్‌ఫ్లమేటరీ పాలీన్యూరోపతి, లుకేమియా, అడిసన్, ఏఎల్డీ, అలజిల్లే సిండ్రోమ్, బ్లాక్ యూరియా లాంటి వ్యాధులు వస్తాయి.

### అరుదైన వ్యాధుల దినం-2026 ఇతివృత్తం:

2026 అరుదైన వ్యాధుల ఇతివృత్తంగా "మన అంచనా కన్న అధికంగా (మోర్ దాన్ యు కెన్ ఇమాజిన్)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతున్నది. అరుదైన వ్యాధిగ్రస్తులకు ధైర్యాన్ని ఇవ్వడం, వారికి అవసర సహాయం చేయడం, వ్యాధుల గూర్చి పరిశోధనలు చేయడం, కుటుంబ సభ్యులకు అవగాహన కలిగించడం లాంటివి చేయవచ్చు. అరుదైన వ్యాధిగ్రస్తుల అనుభవాలను ఆన్‌లైన్ వేదికలుగా వివరించడం, వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలుసుకోవడం లాంటివి చేయడం జరుగుతోంది.

పూర్తిగా అవగాహన లేని, అపార్థం చేసుకుంటున్న అరుదైన వ్యాధులతో నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి.

పుట్టుకతో వచ్చే ఈ వ్యాధులకు తగు చికిత్సలు లేనందున జాగ్రత్తగా ఉండడం మాత్రమే మన చేతుల్లో, చేతల్లో ఉన్నదని గమనించాలి.



-ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# ఇతరుల భావాలను గౌరవించటం ప్రజాస్వామ్యంలో కీలకం: ఉపరాష్ట్రపతి

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 27: కాశ్మీర్ యూనివర్సిటీలో ఇవాళ జరిగిన 21వ స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత ఉపరాష్ట్రపతి శ్రీ సీపీ రాధాకృష్ణన్ హాజరయ్యారు. భారత ఉపరాష్ట్రపతిగా జమ్మూ కాశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలో ఇది ఆయన తొలి పర్యటన.

ఈ సందర్భంగా పట్టభద్రులైన విద్యార్థులను ఉపరాష్ట్రపతి అభినందించారు. మౌలిక సదుపాయాలు, విద్యా నైపుణ్యానికి విశ్వవిద్యాలయాలు గుర్తింపు పొందినప్పటికీ.. విద్యార్థుల ప్రవర్తన, సమాజానికి వారు అందించే సేవల్లోనే యూనివర్సిటీల నిజమైన వారసత్వం ప్రతిబింబిస్తుందన్నారు. 1948లో ఏర్పాటైన కాశ్మీర్ యూనివర్సిటీ.. గొప్ప వారసత్వం, విద్యా పరిధిని విస్తరిస్తున్న తీరుని ఆయన ప్రశంసించారు. విశ్వవిద్యాలయానికి లభించిన న్యాక్ ఏ++ గ్రేడ్, ఎన్ఐఆర్ఎఫ్ యూనివర్సిటీ విభాగంలో 34వ ర్యాంకు, 2019 నుంచి ప్రచురితమైన 7,700లకు పైగా పరిశోధనా పత్రాలు, నేషనల్ హిమాలయన్ ఐస్-కోర్ లాబొరేటరీ వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పెరుగుతుందన్నారు.

స్నాతకోత్సవం సందర్భంగా మూడు అంశాల పట్ల ఉపరాష్ట్రపతి ఆనందం వ్యక్తం చేశారు. ఉన్నత విద్యాశాఖ మంత్రిగా, విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్‌గా మహిళలు ఉండటం, బంగారు పతకాలు సాధించిన వారిలోనూ మహిళలదే మెజారిటీ అవటం. జమ్మూకాశ్మీర్‌లో మహిళా సాధికారతకు, పురోగతికి శక్తిమంతమైన నిదర్శనమిది.

విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ప్రపంచం శరవేగంగా మారుతున్న తరుతంలో పట్టభద్రులు అవుతున్నారని, "మారుతున్న కాలంతో పాటు మార్పు సహజం" అని పేర్కొన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తమను మలచుకోవాలని, నూతన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, ఆవిష్కరణల దిశగా సాగాలని చెప్పారు. సాంకేతిక ఆవిష్కరణల కేంద్రంగా భారత్ ఎదుగుతుందని, జాతీయ ప్రాధాన్యతలకు అనుగుణంగా స్వదేశీ ఆవిష్కరణలను చేపట్టాలని, తద్వారా వికసిత్ భారత్ ఏ2047 సాకారానికి యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో కాశ్మీర్‌లోని అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావిస్తూ.. శ్రీనగర్ అంతర్జాతీయ విమానాశ్రయ విస్తరణ, ప్రపంచంలోనే ఎత్తయిన చీనాబ్ రైల్వే వంతెన వంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు.. కొత్త అవకాశాలను సృష్టించటమే కాక, సామాజిక సామరస్య బలోపేతానికి దోహదపడ్డాయని ఉపరాష్ట్రపతి అన్నారు. లెఫ్టినెంట్ గవర్నర్, ముఖ్యమంత్రి సారథ్యం లో స్వచ్ఛ సర్వేక్షణ్ ద్వారా దేశంలోనే పరిశుభ్రమైన నగరంగా శ్రీనగర్ అవతరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

జార్ఖండ్ గవర్నర్‌గా పదవీకాలాన్ని గుర్తు చేసుకుంటూ.. ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో భాగంగా జమ్మూకాశ్మీర్ నుంచి ఆ రాష్ట్రానికి పర్యటనకు వచ్చిన ప్రతినిధి బృందానికి సాదర స్వాగతం లభించిందని ఉపరాష్ట్రపతి తెలిపారు. ప్రజాస్వామ్యంలో మన భావాలతో పాటు ఇతరుల భావోద్వేగాలను గౌరవించటం కీలకమని, ఇటు వంటి కార్యక్రమాలు జాతీయ సమగ్రతను మరింత పెంచుతాయన్నారు.

డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలని, సామాజిక మాధ్యమాలని బాధ్యతాయుతంగా ఉపయోగించాలని ఉపరాష్ట్రపతి చెప్పారు. తరగతి గది దాటిన తర్వాత.. ఓపికను, ధైర్యాన్ని, వ్యక్తిత్వాన్ని జీవితం పరీక్షిస్తుందని గుర్తుంచుకోవాలన్నారు. ఐక్యత, ఆత్మీయతను చాటిచెబుతూ.. "ఇది నా కాశ్మీర్ కాదు, మీ కాశ్మీర్ కాదు.. మనందరి కాశ్మీర్" అంటూ ఉపరాష్ట్రపతి ప్రసంగాన్ని ముగించారు.

ఈ కార్యక్రమంలో జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్, కాశ్మీర్ యూనివర్సిటీ ఛాన్సలర్ శ్రీ మనోజ్ సిన్హా, జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రి, కాశ్మీర్ యూనివర్సిటీ ప్రొ-ఛాన్సలర్ శ్రీ ఒమర్ అబ్దుల్లా, జే అండ్ కే ఉన్నత విద్యాశాఖ మంత్రి శ్రీమతి సకీనా మసూద్ ఇటూ, కాశ్మీర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నిలోఫర్ ఖాన్, సీనియర్ అధ్యాపకులు, విశిష్ట అతిథులు, తల్లిదండ్రులు, గ్రాడ్యుయేట్ విద్యార్థులు పాల్గొన్నారు.

# "వికసిత్ భారత్ కోసం సాంకేతికత, సంస్కరణలు, ఆర్థిక సాయం" అంశంపై ఫిబ్రవరి 27న పోస్ట్ బడ్జెట్ వెబినార్‌ను ఉద్దేశించి ప్రసంగించనున్న పీఎం

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 27:' 'వికసిత్ భారత్ కోసం సాంకేతికత, సంస్కరణలు, ఆర్థిక సాయం" అంశంపై ఫిబ్రవరి 27న ఉదయం 11:30 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోస్ట్ బడ్జెట్ వెబినార్‌ను ఉద్దేశించి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రసంగిస్తారు. ఈ వెబినార్‌లో పబ్లిక్ క్యాపెక్స్, మౌలిక సదుపాయాలు, బ్యాంకింగ్ రంగ సంస్కరణలు, ఆర్థిక రంగ నిర్మాణం, మూలధన మార్కెట్ల విస్తృతి, పన్ను సంస్కరణల ద్వారా జీవన సౌలభ్యం వంటి కీలక అంశాలపై చర్చలు జరుగుతాయి.

కేంద్ర బడ్జెట్ 2026-27లో ప్రస్తావించిన ముఖ్యమైన అంశాల ఆధారంగా నిర్వహిస్తున్న పోస్ట్ బడ్జెట్ వెబినార్లలో మొదటిది ఇది. గత అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకోవటం, వివిధ భాగస్వాముల ఆచరణాత్మక అనుభవాలు, విశ్లేషణాత్మక అభిప్రాయాల ఆధారంగా బడ్జెట్ ప్రకటనలను బలోపేతం చేయటం ఈ వెబినార్ల ప్రధాన ఉద్దేశం. తద్వారా 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ లక్ష్యాలను ఫలితాల ఆధారంగా సమర్థంగా అమలు చేసేందుకు అవసరమైన నిర్మాణాత్మక అభిప్రాయాల సేకరణ జరుగుతుంది. కీలకమైన బడ్జెట్ ప్రకటనల సమర్థ అమలు మార్గాలపై చర్చించటానికి పరిశ్రమల ప్రతినిధులు, ఆర్థిక సంస్థలు, మార్కెట్ భాగస్వాములు, ప్రభుత్వం, పరిశ్రమల నియంత్రణ సంస్థలు, విద్యావేత్తలకు ఈ వెబినార్ వేదిక కానుంది.

# బేతంచెర్లలో ఘోర రోడ్డు ప్రమాదం


-జిల్లాలో కూలీలను తీసుకెళ్తున్న ఆటో బోల్తా
-డ్రైవర్ మృతి.. పది మంది కూలీలకు తీవ్ర గాయాలు
-కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలింపు



అమరావతి, ఫిబ్రవరి 27:నంద్యాల జిల్లాలో బేతంచెర్ల నుంచి హుసేనాపురంకి వెళ్తున్న ఆటోలో వ్యవసాయ కూలీలను పనుల నిమిత్తం వెళ్తున్నారు. సీతారాంపురం మెట్ట వద్ద రోడ్డు మలుపు వద్ద లారీని తప్పించబోయి అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ మధు తో పాటు పదిమంది కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. రోజు కూలీలను బేతంచెర్ల నుంచి క్షణాపురంకు తీసుకెళ్లే ఆటోలోనే రోజు మాదిరిగా తీసుకెళ్లాడు.

వీరందరిని కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఆటో డ్రైవర్ మధు (29) కోలుకోలేక మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన పదిమంది మహిళలకు చికిత్స నిర్వహిస్తున్నారు. బంధువులందరూ ఆసుపత్రికి చేరుకోవటం విశేషం. బేతంచర్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అసెంబ్లీలో మంత్రి నారాయణ వివరణ



తిరుపతి, ఫిబ్రవరి 27:తిరుపతిలో కొత్తగా అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణం చేపట్టే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద లేదని. స్వచ్ఛ ఆంధ్ర సాధించాలంటే అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పూర్తి చేయాల్సిందేనని ఏపీ పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ అన్నారు. తిరుపతిలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణంపై అసెంబ్లీ లో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాస్ ప్రశ్నలకు మంత్రి నారాయణ సమాధానం ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 21,170 కి.మీ మేర అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మించాల్సి ఉంది దీని కోసం 24,000 కోట్లు అవసరం అవుతుంది. ప్రస్తుతం 3,334 కి.మీ మేర యూజీడీ వ్యవస్థ ఉంది మరో 2,860 కి.మీ మేర పనులు జరుగుతున్నాయపి మంత్రి నారాయణ వివరించారు. ఆర్థిక పరిస్థితి బట్టి జఉఆ నిర్మాణంపై ముందుకెళ్తాం అని స్పష్టం చేశారు. ఇక తిరుపతి లో 4.5 లక్షల జనాభా ఉన్నారు.

ప్రతిరోజూ 75,000 నుంచి లక్ష మంది తిరుపతికి వస్తుంటారు. ప్రతిరోజూ 54.5 ఓఒఆల ద్రవ వ్యర్థాలు ఉత్పత్తి అవుతుంటాయి. మొత్తం 408.4 కిమీ ల పరిధిలో యూజీడీ అవసరం ఉంది. ప్రస్తుతం 284.3 కిమీ పరిధిలో నెట్వర్క్ ఉండగా?మరో 125 కిమీ చేయాల్సి ఉంది. పాత నెట్వర్క్ లో 60 కి.మీ పరిధిలో మార్చాల్సిన అవసరం ఉంది పాత వాటిని మార్చడం తో పాటు కొత్తగా లైన్ వేయాలంటే 152.45 కోట్లు అవసరం అని అంచనా వేశారు పాత వాటిలో 7.5 కి.మీ లైన్ మార్చేందుకు మార్చిలో టెండర్లు పిలుస్తున్నాం. మిగతా ప్రాంతంలో జఉఆ కోసం నిధులపై కేంద్రం తో సంప్రదించి ముందుకెళ్తాం, అని మంత్రి నారాయణ వివరించారు.

# భారత్‌లో కెనడా ప్రధానమంత్రి పర్యటన

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 27:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆహ్వానాన్ని అందుకున్న కెనడా ప్రధాని శ్రీ మార్క్ కార్నీ భారత్‌లో పర్యటనకు రానున్నారు. ఆయన 2026 ఫిబ్రవరి 27 నుంచి మార్చి 2 వరకు భారత్‌లో అధికార పర్యటనలో ఉంటారు. ప్రధాని శ్రీ కార్నీ భారత్‌లో అధికారికంగా పర్యటించడం ఇదే మొదటి సారి.

ప్రధాని శ్రీ కార్నీ ఫిబ్రవరి 27న ముంబయి చేరుకొంటారు. రెండు రోజుల పాటు, ఆయన వేర్వేరు వాణిజ్య ప్రధాన కార్యక్రమాల్లో పాల్గొంటారు. భారతీయ సీఈఓలు, కెనడా సీఈఓలు, పరిశ్రమ నిపుణులు, ఆర్థిక నిపుణులు, నూతన ఆవిష్కర్తలు, విద్యారంగ ప్రముఖులతో పాటు భారత్‌లో కార్యకలాపాలను నిర్వహిస్తున్న కెనడా పెన్షన్ ఫండ్స్ విషయమై కూడా శ్రీ కార్నీ మాటామంతీ జరుపుతారు.

మార్చి నెల 1న ప్రధాని శ్రీ కార్నీ న్యూఢిల్లీకి వెళ్తారు. మార్చి 2వ తేదీన, ప్రధానమంత్రులు ఇద్దరూ హైదరాబాద్ హౌస్‌లో ప్రతినిధి వర్గ స్థాయి చర్చల్లో పాల్గొంటారు. ఇద్దరు నేతలూ భారత్-కెనడా వ్యూహాత్మక భాగస్వామ్యం కొనసాగుతున్న వివిధ రంగాల్లో ఇంతవరకు నమోదైన పురోగతిని సమీక్షిస్తారు. 2025 జూన్‌లో కనానస్కిస్‌లోనూ, 2025 నవంబరులో జోహాన్నెస్‌బర్గ్‌లోనూ ఉభయులూ నిర్వహించిన సమావేశాలకు కొనసాగింపుగా ప్రస్తుతం ఈ సమావేశాలు చోటు చేసుకోనున్నాయి. వాణిజ్యం, పెట్టుబడి, ఇంధనం, కీలక ఖనిజాలు, వ్యవసాయం, విద్య, పరిశోధన, నవకల్పన, ఇరు దేశాల ప్రజల మధ్య పరస్పర సంబంధాలు సహా కీలక రంగాల్లో ప్రస్తుత సహకారాన్ని కూడా వారు సమీక్షిస్తారు. నేతలిరువురూ ప్రాంతీయ, ప్రపంచ పరిణామాలపై తమ అభిప్రాయాల్ని పంచుకుంటారు.

ప్రధానమంత్రి శ్రీ మోదీ, ప్రధాని శ్రీ కార్నీ అదే రోజున జరగనున్న భారత్, కెనడా సీఈఓల వేదిక సమావేశంలోనూ పాల్గొంటారు.

భారత్, కెనడాల ద్వైపాక్షిక సంబంధాలను సాధారణ స్థాయికి తీసుకుపోతున్న క్రమంలో ఒక ముఖ్య తరుణంలో ఈ పర్యటన చోటు చేసుకొంటోంది. ఇద్దరు ప్రధానులూ ఇదివరకే ఒక నిర్మాణాత్మక, సమతౌల్య భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకుపోవాలని సమ్మతిని వ్యక్తం చేశారు. ఆ భాగస్వామ్యం పరస్పర ఆందోళనకారకాలూ, సూక్ష్మగ్రాహ్యత ల విషయంలో పరస్పర గౌరవం, బలమైన ప్రజా సంబంధాలు, అంతకంతకూ పెరుగుతున్న ఆర్థిక పూరకత్వంపై ఆధారపడనుంది. నేతలిద్దరి మధ్య జరగబోయే సమావేశం సానుకూల గతిని వేగిరం చేయడానికే కాక భారత్, కెనడాల మధ్య భవిష్యోన్ముఖ భాగస్వామ్యాన్ని పటిష్ఠపరుచుకోవాలన్న ఉమ్మడి దృష్టికోణాన్ని అలవరుచుకొనేందుకు కూడా ఓ సదావకాశాన్ని అందిస్తుంది.

# వీర్ సావర్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన ప్రధాని

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 27:మహోన్నత విప్లవకారుడు వీర్ సావర్కర్ వర్ధంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు.

ఈ స్వాతంత్ర్య సమరయోధుడిని స్మరిస్తూ.. దేశాన్ని బానిస సంకెళ్ల నుంచి విముక్తం చేయడానికే ఆయన జీవితాన్ని అంకితం చేశారని ప్రధానమంత్రి పేర్కొన్నారు. వీర్ సావర్కర్ వ్యక్తిత్వం, ఆయన కృషి దేశ సేవలో ప్రతి తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు.

మహోన్నత విప్లవకారుడు వీర సావర్కర్ పుణ్యతిథి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పిస్తున్నాను. దేశాన్ని బానిస సంకెళ్ళ నుంచి విముక్తం చేయడానికి తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయన వ్యక్తిత్వం, కృషి ప్రతి తరానికి దేశ సేవలో స్ఫూర్తినిస్తూనే ఉంటాయి.

# జూన్ నాటికి అనకాపల్లి వరకు గోదావరి నీళ్లు

అమరావతి, ఫిబ్రవరి 27:ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకానికి ఈ ఏడాది బడ్జెట్లో రూ 600 కోట్లు కేటాయించినట్లు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. అసెంబ్లీలో శుక్రవారం సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ మొత్తంలో 500 కోట్లు పనులకు, మరో 100 కోట్లు భూసేకరణకు కేటాయించినట్లు చెప్పారు. సుజల స్రవంతి తో పాటు, ఉత్తరాంధ్రలో ప్రాధాన్య క్రమంలో మరో 11 ప్రాజెక్టులు గుర్తించి వాటికి మరో 460 కోట్లు కేటాయించినట్లు రామానాయుడు వివరించారు.

2014-19లో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకానికి చంద్రబాబు శ్రీకారం చుట్టారని ఆయన చెప్పారు. సుజల స్రవంతి ద్వారా ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలను సస్యశ్యామలం చేయడమే ఈ ప్రాజెక్టు లక్ష్యంగా ఆయన స్పష్టం చేశారు. 63.20 టిఎంసిల నీటితో 8లక్షల ఎకరాలకు సాగు నీరు, 30లక్షల మంది ప్రజలకు తాగు నీటితో పాటు, విశాఖ పారిశ్రామిక అవసరాలకు నీరందించేలా సుజల స్రవంతికి రూపకల్పన చేసినట్లు పేర్కొన్నారు. ఈ పథకంను ఫేజ్-1లో 2022 కోట్లు, ఫేజ్-2 లో 4210 కోట్ల తో పనులు చేపట్టాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాధాన్యతను గుర్తించి కూటమి ప్రభుత్వం పనులను ప్రత్యేక శ్రద్ధతో ముందుకు తీసుకువెళుతోందన్నారు. త్తరాంధ్ర సస్యశ్యామలం అవ్వాలంటే పోలవరం ఎడమ ప్రధాన కాలువ కీలక మైనదిగా ఆయన చెప్పారు. ఇంత కీలకమైన ఎడమ కాలువ పనులకు 2014-19 లో టీడీపీ ప్రభుత్వం చేసిన పనులు తప్ప, గత 5ఏళ్ళ వైసిపీ పాలనలో ఒక్కరూపాయి ఖర్చు గానీ, తట్ట మట్టి గానీ, అరబస్తా సిమెంట్ పని గానీ చేయలేదని రామానాయుడు విమర్శించారు. గత వైసిపి ప్రభుత్వంలో 63 కోట్లు మాత్రమే ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ లో పెట్టారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ 1209 కోట్లు కేటాయించి పనులు వేగవంతం చేశామన్నారు. 2026 జూన్ నాటికి సిఎం చంద్రబాబు చేతుల మీదుగా అనకాపల్లి వరకు నీళ్ళు తీసుకెళ్ళేలా పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులు చేస్తున్నామని మంత్రి రామానాయుడు తెలిపారు.

# ప్రేమ పెళ్లి చేసుకున్న యువకుడిపై హత్యాయత్నం..

నల్గొండ, ఫిబ్రవరి 27: ప్రేమించి పెళ్లి చేసుకున్న యువకుడిపై హత్యాయత్నం జరిగింది. తన చెల్లిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడని యువకుడిపై ఓ వ్యక్తి చంపేందుకు ప్రయత్నించాడు. ఈ ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారంలో చోటుచేసుకుంది. ప్రస్తుతం బాధితుడు గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు

హైదరాబాద్‌లోని నేరెడ్‌మెట్ ప్రాంతానికి చెందిన అజయ్, రామలింగంపల్లికి చెందిన యువతి గత కొంతకాలంగా ప్రేమించుకున్నారు. ఇటీవల మూడు రోజుల క్రితం వీరిద్దరు వివాహం చేసుకున్నారు. ఈ క్రమంలో అజయ్‌పై యువతి సోదరుడు పగ పెంచుకున్నాడు. బుధవారం యువతి మొబైల్ నుంచి రామలింగంపల్లికి రావాలంటూ అజయ్‌కి ఆమె సోదరుడు మెసేజ్ చేశాడు. తనను తన ప్రియురాలే పిలిచిందని భావించిన అజయ్ రామలింగంపల్లికి వెళ్లాడు. ఆ గ్రామ శివార్లలోకి రాగానే యువతి సోదరుడు అజయ్‌పై విచక్షణా రహితంగా దాడి చేశాడు.

# కే.కొత్తపాలెంలో సిసి రోడ్డు పనులు..



అమరావతి, ఫిబ్రవరి 27: మోపిదేవి మండలంలోని కె.కొత్తపాలెం గౌడ పాలెంలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ కొక్కిలిగడ్డ మాధవి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి రావి రత్నగిరి, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు చందన రంగారావు లు కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేసి క్రొత్తపాలెం పంచాయతీ పరిధిలోని గౌడ పాలెం లో 165 మీటర్లు పొడవున, రూ 10.65 లక్షలు అంచనాతో రహదారి నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది. 2024-2025 సంవత్సరంలో సంభవించిన కృష్ణానది వరదల కారణంగా అవనిగడ్డ శాసనసభ్యులు మండల బుద్ధ ప్రసాద్ కరకట్ట దిగువన నూరు శాతం సిమెంట్ రోడ్లు నిర్మించాలన్న సంకల్పంతో పల్లె పండుగలో భాగంగా సిమెంట్ రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయటం జరిగింది.

రహదారి నిర్మాణం లో గత కొంతకాలంగా అవాంతరాలు ఏర్పడటంతో తాత్కాలికంగా ఆలస్యం కావడం జరిగింది. ప్రస్తుతం ఏర్పడిన అవాంతరాలను అధిగమించి నిర్మాణ పనులు ప్రారంభించినట్లు సర్పంచ్ తెలియజేశారు. నాగాయితిప్ప పిఏసిఎస్ చైర్ పర్సన్ బల్లా సీతారామ ప్రసాద్, టిడిపి నాయకులు, డోకిపర్తి బాల కోటేశ్వరరావు, పడమట వెంకటేశ్వరరావు, చందన అనిల్, దుట్టా శేషు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఫణికుమార్ తదితరులు ఉన్నారు

# నడిగడ్డ స్ఫూర్తి రాష్ట్రం మొత్తం వ్యాపించాలి : కేటీఆర్




హైదరాబాద్, ఫిబ్రవరి 27: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ నడిగడ్డ లో మాత్రం ప్రజల విశ్వాసం ఇప్పటికీ బీఆర్ఎస్ పైనే ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నడిగడ్డ స్ఫూర్తి రాష్ట్రం మొత్తం వ్యాపించాలని పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన కౌన్సిలర్లకు తెలంగాణ భవన్‌లో సన్మానించారు. సర్పంచ్ ఎన్నికల నుంచి మున్సిపల్ ఎన్నికల వరకు మెజారిటీ స్థానాలు గెలుచుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు. ఆలంపూర్, ఐజ, గద్వాల, వడ్డేపల్లి ప్రాంతాల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు అందించిన మద్దతు విశేషమని తెలిపారు.

రాష్ట్రంలో ప్రస్తుతం అరాచక పాలన నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు. నాగర్‌కర్నూల్‌లో రెండు నెలల పాప మరణ ఘటన, కోదాడలో దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ వంటి ఘటనలు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఖమ్మం వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతలు ప్రజలను రోడ్డున పడేసిన దారుణ చర్యలని ఆక్షేపించారు.

కేసీఆర్ నాయకత్వంలో గతంలో అభివృద్ధి, సంక్షేమం రెండు జోడెద్దులా ముందుకు సాగాయని, కానీ ప్రస్తుతం రాష్ట్రంలో అవినీతి, అరాచకం జోడెడ్లుగా మారాయని విమర్శించారు. చెక్ డ్యామ్‌లు పేల్చడం, పల్లె ప్రకృతి వనాల్లో చెట్ల నరుకులు వంటి చర్యలు రాష్ట్రాన్ని వెనక్కి నెడుతున్నాయని అన్నారు.

ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని, రైతు బంధు, ఎరువుల సరఫరా వంటి అంశాల్లో రైతులను తీవ్రంగా నిరాశపరిచిందని పేర్కొన్నారు. ప్రజలకు ఇప్పుడు కాంగ్రెస్ నిజ స్వరూపం అర్థమైందన్నారు.ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామి రెడ్డి ప్రజల సమస్యలపై అంకితభావంతో పనిచేసే నాయకుడని, ఎమ్మెల్యే విజయుడు కూడా అదే తత్వాన్ని కొనసాగిస్తున్నారని ప్రశంసించారు.

రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలు చేస్తుందని ముందుగానే హెచ్చరించిన కేటీఆర్, పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోసారి కేసీఆర్ నాయకత్వంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# జెరూసలెంలో సాంకేతిక ప్రదర్శనను చూసిన ప్రధానమంత్రి

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 27:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2026 ఫిబ్రవరి 25న ఇజ్రాయెల్‌లో ఒక ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఇజ్రాయెల్ ప్రధాని శ్రీ బెంజమిన్ నెతన్యాహూ ఉన్నారు. వివిధ రంగాల్లో ఇజ్రాయెల్ మార్గదర్శక నవకల్పనలను ఈ ఎగ్జిబిషన్లో కళ్లకు కట్టారు. వ్యవసాయ సంబంధిత సాంకేతికత, జల సాంకేతికత, వాతావరణ సాంకేతికత, ఆరోగ్య రంగ సాంకేతికత, స్మార్ట్ మొబిలిటీ, కృత్రిమ మేధ, సైబర్ భద్రత, క్వాంటమ్ సాంకేతిక రంగాలకు చెందిన అగ్రగామి కంపెనీలూ, పరిశోధన సంస్థలూ ప్రదర్శనలో పాలుపంచుకున్నాయి.

భారత్–ఇజ్రాయెల్ ద్వైపాక్షిక సంబంధాల్లో నవకల్పన, సాంకేతిక భాగస్వామ్యం ఒక ప్రధానమైన పాత్రను పోషిస్తున్నది. రెండు దేశాలూ "భారత్–ఇజ్రాయెల్ నవకల్పన వారధి" కార్యక్రమం సాయంతో, ఆధునిక సవాళ్లకు పరిష్కారాలను కనుగొనడానికి కలిసి పనిచేస్తున్నాయి. ప్రదర్శనను ప్రధానమంత్రి సందర్శించిన సందర్భంగా, కింద ప్రస్తావించిన కంపెనీలు, సంస్థలకు చెందిన శాస్త్రవేత్తలు, సాంకేతిక రంగ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, ముఖ్య కార్యనిర్వహణ అధికారులతో మాట్లాడారు:

క్వాంటమ్, డీప్ టెక్: క్వాంటమ్ మెషీన్స్ ఆధ్వర్యంలోని ఇజ్రాయెలీ క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ (ఐక్యూసీసీ) గురించీ, క్లాసిక్ ఆధ్వర్యంలో క్వాంటమ్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంటును సరళతరం చేయడం గురించీ ఈ ఎగ్జిబిషన్‌లో ప్రధానమంత్రికి వివరించారు.

హెల్త్–టెక్, ఏఐ: కృత్రిమ మేధ (ఏఐ) ఆధారితంగా రూపొందించిన పాయింట్–ఆఫ్–కేర్ అల్ట్రాసౌండ్‌ను అంకుర సంస్థ ఏఐఎస్‌ఏపీ ప్రదర్శించింది. ఇది వాస్తవిక సమయంలో రోగనిర్ధారణ సంబంధిత మార్గదర్శనాన్ని అందిస్తుంది. వ్యూహాత్మక నష్టభయాన్ని గుర్తించడంతో పాటు విశ్లేషణ కోసం ఉద్దేశించిన ఏఐ ఆధారిత ఉపకరణం 'టెక్ స్కౌట్''ను ఇజ్రాయెల్ సైన్స్, టెక్నాలజీ మంత్రిత్వ శాఖకు చెందిన హ్రైజన్ స్కానింగ్ విభాగం పరిచయం చేసింది.

స్మార్ట్ మొబిలిటీ: మొబైల్ఐ పేరుతో ఏర్పాటైన ఒక సాంకేతిక కంపెనీ.. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి తాను రూపొందించిన సెన్సర్‌నీ, చిప్ సాంకేతికతనీ ప్రదర్శించింది.

సైబర్ భద్రత: చెక్ పాయింట్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ సంస్థ తాను రూపొందించిన ఆధునిక ఆపద నివారణ పరిష్కారాల్ని గురించి వివరించడంతో పాటు భారత్‌లో తాను అందిస్తున్న సహకారం తీరుతెన్నులను తెలియజేసింది.

నీరు, వ్యవసాయం: ఈ విభాగంలో ప్రదర్శించిన పరిష్కారాల్లో.. సుస్థిర అభివృద్ధి రంగంలో నవకల్పనపై దృష్టి కేంద్రీకరించారు. గాలి నుంచి తాగునీటిని తయారు చేసే తన సాంకేతికతను వాటర్‌జెన్ ప్రదర్శించింది. గురుత్వాకర్షణ ఆధారిత సూక్ష్మ సేద్య వ్యవస్థలను ఎన్–డ్రిప్ ప్రదర్శించింది. విద్యుచ్ఛక్తి సాయం తీసుకోకుండానే ఆహార వ్యర్థాల్ని తగ్గించడానికి ఉద్దేశించిన పంట కోత తరువాతి కాలంలో అమలు చేయదగ్గ పరిష్కారాల్ని నేచురల్ ఆఫ్‌సెట్ ఫార్మింగ్ (ఎన్ఓఎఫ్) ఆవిష్కరించింది.

వాతావరణం, బయో–టెక్: ప్రయోగశాలలో తయారు చేసే పాల ప్రొటీన్ల విషయంలో అనుసరించాల్సిన పులియబెట్టే చర్యను రీమిల్క్ ప్రదర్శించింది. మెషీన్ లర్నింగ్–ఇంటిగ్రేటెడ్ మైక్రోఆల్గే కల్టివేషన్ పద్ధతిని బార్ఆల్గే ప్రదర్శించింది. ప్లాస్టిక్ వ్యర్థాల్ని నిర్వహించేందుకు స్పెషలైజ్డ్ బయో–కన్వర్షన్ యాడిటివ్‌లను ఉపయోగించే పద్ధతిని 'మైనోరా బయో' ప్రదర్శించింది.

ఇంధనం, ప్రాకృతిక వనరులు: ఖనిజ వనరుల పరిమాణ నిర్ధారణకు ఉద్దేశించిన అధిక స్పష్టతతో కూడిన మాడలింగును జియోఫిజికల్ ఇనిస్టిట్యూట్ (జీఐఐ) ప్రదర్శించింది.

అంతరిక్షం: బుల్లి కమ్యూనికేషన్స్ శాటిలైట్లతో పాటు ఏకీకృత సింథటిక్ ఎపర్చర్ రాడార్ (ఎస్ఏఆర్)ను ఇజ్రాయెల్ ఏరోస్పేస్ ఇండస్ట్రీస్ ప్రదర్శించింది.

నూతన ఆవిష్కర్తలతో ప్రధానమంత్రి ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన.. ప్రదర్శనకు పెట్టిన అత్యాధునిక సాంకేతికతలలో.. భారత్–ఇజ్రాయెల్ నవకల్పన, అంకుర సంస్థలు, వాణిజ్య భాగస్వామ్యాలను ప్రోత్సహించేందుకు. మరీ ముఖ్యంగా వ్యవసాయం, నీటి నిర్వహణ, ఆరోగ్యసంరక్షణ సేవలు, డిజిటల్ సేవల వంటి రంగాల్లో అనేక అవకాశాలు ఉన్నట్లు గమనించారు. భారత్‌లో పెట్టుబడి పెట్టే, తయారు చేసే, సాంకేతిక భాగస్వామ్యాలను నెలకొల్పుకొనేందుకు ఉన్న అవకాశాల్ని తెలుసుకోవాల్సిందిగా కంపెనీలను ప్రధానమంత్రి ఆహ్వానించారు.

# దేశాభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకం.




సంగారెడ్డి, ఫిబ్రవరి 27(నేటి నిజం ప్రతినిధి) సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ కళాశాలలో కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ సహకారంతో జాతీయ సేవా పథకం మరియు మేరా యువ భారత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వికసిత్ భారత్ యువ పార్లమెంట్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ, జిల్లా యువజన అధికారి రంజిత్ రెడ్డి సంయుక్త ప్రకటనలో తెలిపారు.

యువతను దేశాభివృద్ధిలో భాగస్వామ్యం చేయడం, సమాజంలోని వివిధ సమస్యలపై యువతలో అవగాహన పెంపొందించడం ప్రధాన లక్ష్యంగా ఈ యువ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు.

ఎమర్జెన్సీ అమలుకు యాభై సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా "భారత ప్రజాస్వామ్యంపై ఎమర్జెన్సీ ప్రభావం'' అనే అంశంపై యువత తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛ, మానవ హక్కుల ప్రాధాన్యత, రాజ్యాంగ విలువలను వారు విశదీకరించారు.

సంగారెడ్డి జిల్లాలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని తొలిసారిగా నిర్వహించడం గర్వకారణమని నిర్వాహకులు తెలిపారు.

జిల్లా స్థాయి వికసిత్ భారత్ యువ పార్లమెంట్‌లో విజేతలైన ఐదుగురు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కాబోతున్నారు. రాష్ట్ర స్థాయిలో విజయం సాధించిన వారికి ఢిల్లీలో నిర్వహించనున్న జాతీయ స్థాయి వికసిత్ భారత్ యువ పార్లమెంట్‌లో పాల్గొనే అవకాశం లభిస్తుందని వివరించారు.

జిల్లా వ్యాప్తంగా పద్దెనిమిది నుండి ఇరవై ఐదు సంవత్సరాల మధ్య వయస్సు గల యువతలో నాలుగు వందలకు పైగా మంది నమోదు చేసుకోగా, అందులో ఎంపికైన అరవై రెండు మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ అఖిలేష్ రెడ్డి, లా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ శ్రీలత, యువజన అధికారి శశాంక్, కళాశాల ప్రొఫెసర్ వి. సుజాత వ్యవహరించారు.

ఈ కార్యక్రమంలో మై భారత్ సంగారెడ్డి అధికారి కిరణ్ కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నిర్మల, డాక్టర్ జగదీశ్వర్, జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ సదయకుమార్, డాక్టర్ వాణి, డాక్టర్ జోష్నా, డాక్టర్ వల్లి సౌభాగ్యం, ఉమామహేశ్వరి, కళాశాల అధ్యాపక బృందం, అడ్మినిస్ట్రేటివ్ అధికారి కామరాజ్, జిల్లాలోని వివిధ కళాశాలల విద్యార్థులు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి : ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్ రావు

నల్గొండ, ఫిబ్రవరి 27: వార్డు సభ్యులు ప్రజా సమస్యల పరిష్కానికి కృషి చేయాలని కట్టంగూర్ ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్ రావు అన్నారు. గత ఐదు రోజులుగా కట్టంగూర్ మండల పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల రెండో విడత శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ.. గ్రామీణాభివృద్ధి, పారదర్శక పరిపాలన, పంచాయతీ రాజ్ వ్యవస్థలపై వార్డు సభ్యులకు శిక్షణ ద్వారా అవగాహన కల్పించినట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించడం, నిధుల వినియోగం, ప్రజా సమస్యల పరిష్కారం, పారిశుధ్య చర్యలు, సంక్షేమ పథకాల అమలు అంశాలపై సభ్యులకు వివరించినట్లు వెల్లడించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న వార్డు సభ్యులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి స్వరూపారాణి, మండల పరిషత్ పర్యవేక్షకులు చింతమల్ల చలపతి, పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు పెద్దయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ అశోక్, టీఓటీలు వెంకన్న, మల్లేష్, నర్సింహ్మా, స్వామి, సైదులు పాల్గొన్నారు.

# సీఎం బీజేపీ, టీడీపీకి కోవర్టు : మందాల భాస్కర్




హన్మకొండ, ఫిబ్రవరి 27: బీజేపీ, టీడీపీకి కోవార్టుగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అశాస్త్రీయమైన ఎస్సీ వర్గీకరణ చేసి మాలలను అణచివేసే కుట్రలు చేస్తున్నారని మాల సంఘాల జాక్ రాష్ట్ర చైర్మన్ మందాల భాస్కర్‌మండిపడ్డారు. శుక్రవారం హనుమకొండలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ రోస్టర్ పాయింట్లు మూలంగా మాలలు విద్యా, ఉద్యోగ రంగాల్లో తీవ్రంగా నష్టపోతున్నారన్నారు.

మాల సంఘాల విద్యార్థి జాక్ రాష్ట్ర చైర్మన్ మదాసి రాహుల్‌రావు మాట్లాడుతూ అశాస్త్రీయమైన ఎస్సీ వర్గీకరణ ద్వారా మాలలను అణచివేసే కుట్రలు చేసిన కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు.

విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో మాలలకు రిజర్వేషన్లు తొలగించే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. మాలలకు ద్రోహం చేసిన సీఎం రేవంత్‌రెడ్డిని ఏ పార్టీలో ఉన్న వెంటాడి ఓడిస్తామని వారు హెచ్చ రించారు.

మాల సంఘాల జాక్ గౌరవాధ్యక్షుడు చెరుకు రాంచందర్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి–చంద్రబాబు నాయుడు కనుసన్నల్లో నడుస్తూ మాలలకు అన్యాయం చేస్తే ఊరుకోబోమని, కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం సీఎం రేవంత్‌రెడ్డి పట్ల అప్రమత్తంగా ఉండి, ఎస్సీ వర్గీకరణ అంశాన్ని పునః పరిశీలించాలని లేకుంటే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగ్గిన గుణపాఠం చెబుతామని వారు హెచ్చరించారు. సమావేశంలో నాయకులు బండి అశోక్, కంకణాల సంతోష్, దండు మోహన్, పానుగంటి లక్ష్మీనారాయణ, దండ్రి శ్రీనివాస్, గురిమిల్ల రాజు, శేషాద్రి, నాగులు, కునముల్ల అనిత, దావా రవి పాల్గొన్నారు.

# అధీకృత ఆధార్ కేంద్రాలను గూగుల్ మ్యాప్సుల్లో ప్రదర్శించడానికి గూగుల్‌తో చేయి కలిపిన యూఐడీఏఐ

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 27:భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ), గూగుల్ పరస్పరం చేతులు కలిపాయి. దీంతో అధీకృత ఆధార్ కేంద్రాలను గూగుల్ మ్యాప్స్‌లో ప్రదర్శించడానికి అవకాశం ఏర్పడనుంది. ఇది ప్రజలకు దేశం నలుమూలలా సేవల లభ్యతను సరళతరం చేయడంతో పాటు, వారికి ఎంతో సౌకర్యవంతంగా కూడా ఉంటుంది.

ఆధార్ కేంద్రాలనూ, అక్కడి సేవల్ని గుర్తించడానికి పౌరులకు వీలవుతుంది. ఉదాహరణకు.. ఆధార్ వ్యవస్థలో వయోజనులను చేర్పించడం, పిల్లలను చేర్పించడం లేదా చిరునామా, మొబైల్ సంఖ్యను సరి చేయడం వంటి సేవల్ని అందిస్తున్న కేంద్రాల సమాచారాన్ని ప్రజలు తెలుసుకోవచ్చు. దీనికి తోడు, కేంద్ర లభ్యతకు సంబంధించిన సమాచారాన్ని కూడా తెలియ జేయనున్నారు. దివ్యాంగజనులకు ఏయే సదుపాయాలు కల్పించారు, వాహనాలను నిలిపి ఉంచడానికి ఏర్పాట్లు, ఆయా కేంద్రాల పని వేళల వంటి వివరాలను ఆయా సేవలు లభ్యతను బట్టి ఉంటుంది. ఫలితంగా స్థానికులకు ఇదివరకటితో పోలిస్తే ఎక్కువ సౌకర్యవంతంగా ఉంటుంది.

రాబోయే కొన్ని నెలల్లో ఈ సౌకర్యం అందుబాటులోకి వస్తుందని భావిస్తున్నారు.

దేశమంతటా అత్యాధునిక ఆధార్ సేవా కేంద్రాలు (ఏఎస్‌కేస్) సహా 60,000 కన్నా ఎక్కువ ఆధార్ కేంద్రాలకు ఎలాంటి ఇబ్బందులనూ ఎదుర్కోకుండా ప్రజలు చేరుకొనేటట్లుగా చూసే, ఇప్పటితో పోలిస్తే ప్రజలకు అధిక సౌకర్యవంతంగా ఉండే, దుష్ప్రచారాన్ని తిప్పికొట్టే ఉద్దేశాలతో ఈ సహకారాన్ని తీర్చిదిద్దనున్నారు. దీంతో యూజర్లు గూగుల్ మ్యాప్స్ సాయంతో వెదకితే వారికి ధ్రువీకరించిన ఆధార్ కేంద్రాలు ఎక్కడ ఉన్నదీ తెలియజేయడం సాధ్యపడుతుంది.

యూఐడీఏఐ ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈఓ) శ్రీ భువనేశ్ కుమార్ మాట్లాడుతూ, "ఆధార్ సంఖ్యను కలిగి ఉన్న వారికి జీవన సౌలభ్యాన్ని మెరుగుపరచడంపై యూఐడీఏఐ సదా శ్రద్ధ తీసుకుంటోంది. ఈ సమన్వయాన్ని ఏర్పరుచుకోవడంతో అధీకృత ఆధార్ కేంద్రాలు ఎక్కడున్నదీ తెలుసుకోవడం ఇక సులభతరం, వేగవంతం కావడంతో పాటు మరింత పారదర్శకంగా కూడా మారుతుంది" అన్నారు.

ఈ సమన్వయం తదుపరి దశలో, కేంద్రం వారీగా సమాచారాన్ని నిర్వహించడానికీ, ప్రజల స్పందన విషయంలో నేరుగా సమాధానమివ్వడానికీ గూగుల్ బిజినెస్ ప్రొఫైల్‌ను యూఐడీఏఐ ఉపయోగించుకోనుంది. ఫలితంగా పారదర్శకత్వం, ప్రతిస్పందన ప్రధాన సేవల తాలూకు అనుబంధ విస్తారిత వ్యవస్థ ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుంది.

ఈ భాగస్వామ్యాన్ని ఉపయోగించుకొని రాబోయే కాలంలో గూగుల్ మ్యాప్స్ సాయంతో నేరుగా అపాయింట్‌మెంట్ బుకింగుకు అవకాశం ఉంటుందేమో పరిశీలిస్తారు. అదే జరిగితే పౌరులకు ఆధార్ కేంద్ర సందర్శనలో మరింత వెసులుబాటు దొరుకుతుంది.

"ధ్రువీకృత ఆధార్ కేంద్రాలను ఏకీకరించడానికి యూఐడీఏఐతో చేతులు కలపడం ద్వారా, లక్షలాది నివాసులు నమ్మకమైన సేవలను అందుకోవడాన్ని మేం సులభతరం చేస్తున్నాం. ముఖ్యమైన ప్రభుత్వ సేవలకీ, అవి అందాల్సిన ప్రజలకీ మధ్య నెలకొన్న అంతరాన్ని భర్తీ చేస్తున్నాం'' అని గూగుల్ ఇండియా వ్యూహాత్మక భాగస్వామ్యాల విభాగం కంట్రీ హెడ్ రోలీ అగర్వాల్ అన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి : ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్ రావు

నల్గొండ, ఫిబ్రవరి 27:వార్డు సభ్యులు ప్రజా సమస్యల పరిష్కానికి కృషి చేయాలని కట్టంగూర్ ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్ రావు అన్నారు. గత ఐదు రోజులుగా కట్టంగూర్ మండల పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల రెండో విడత శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది.

ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ.. గ్రామీణాభివృద్ధి, పారదర్శక పరిపాలన, పంచాయతీ రాజ్ వ్యవస్థలపై వార్డు సభ్యులకు శిక్షణ ద్వారా అవగాహన కల్పించినట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించడం, నిధుల వినియోగం, ప్రజా సమస్యల పరిష్కారం, పారిశుధ్య చర్యలు, సంక్షేమ పథకాల అమలు అంశాలపై సభ్యులకు వివరించినట్లు వెల్లడించారు.

అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న వార్డు సభ్యులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి స్వరూపారాణి, మండల పరిషత్ పర్యవేక్షకులు చింతమల్ల చలపతి, పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు పెద్దయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ అశోక్, టీఓటీలు వెంకన్న, మల్లేష్, నర్సింహ్మా, స్వామి, సైదులు పాల్గొన్నారు.

## బావిలో పడిన మేక పిల్ల.. కాపాడేందుకు సాహసం చేసిన బాలుడు

పాట్నా, ఫిబ్రవరి 27: ఒక మేక పిల్ల బావిలో పడింది. దానిని బయటకు తీసేందుకు గ్రామస్తులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఈ నేపథ్యంలో ఒక బాలుడు ముందుకు వచ్చాడు.

సాహసం చేసి తాడు సహాయంతో బావిలోకి దిగాడు. మేక పిల్లను రక్షించాడు. బీహార్‌లోని చంపారన్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఫిబ్రవరి 26న వెూతీహారి పరిధిలోని గ్రామంలో ఉన్న బావిలో మేక పిల్ల పడిపోయింది. ఇది తెలుసుకున్న గ్రామస్తులు దానిని బయటకు తీసేందుకు ప్రయత్నించారు.

కాగా, గ్రామస్తుల ప్రయత్నాలు ఫలించలేదు. ఈ నేపథ్యంలో సహాయం కోసం ఒక బాలుడు ముందుకు వచ్చాడు. గ్రామస్తులు తాడు సహాయంతో ఆ బాలుడ్ని బావిలోకి దించారు. ఆ చిన్న పిల్లవాడు మేక పిల్లను పట్టుకోగా తాడుతో పైకి లాగారు. దీంతో దీనిపై మిశ్రమ స్పందన వ్యక్తమైంది. మేక పిల్లను కాపాడిన బాలుడి సాహసాన్ని పలువురు మెచ్చుకున్నారు.

# 50 ఏళ్ల క్రితం విద్యార్థులు నేడు ఒకే చోట



నల్గొండ, ఫిబ్రవరి 27:కేఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో 1974-76 విద్యా సంవత్సరంలో సీఈసీ గురుకుల చదువుకున్న పూర్వ విద్యార్థులు శుక్రవారం కోదాడ పట్టణంలో సమ్మేళనమయ్యారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన అధ్యాపకులను ఘనంగా సత్కరించారు. అనంతరం అధ్యాపకులు శ్రీరామ కవచం వెంకటేశ్వర్లు, మంత్రిప్రగడ భారత రావు, సిహెచ్ ప్రభాత్ కుమార్ చౌదరి మాట్లాడుతూ.. మానవ రక్త సంబంధాలు కనుమరుగుతున్న నేటి సమాజంలో 50 ఏళ్ల క్రితం తమ వద్ద చదువుకున్న విద్యార్థులు తిరిగి కలుసుకోవడం అభినందనీయమన్నారు. వివిధ ప్రాంతాల్లో తమ జీవితాలలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని మనవలు, మనవరాళ్లతో గడుపుతున్నా పూర్వ విద్యార్థులు తమను గుర్తుపెట్టుకుని సత్కరించడం మరిచిపోలేని మధురానుభూతి అన్నారు. ఈ వేడుకలో ఆంగ్ల ఉపన్యాసకురాలు మేరీ కుట్టి జోసెఫ్, పూర్వ విద్యార్థులు కేసన్ ప్రసాద్, చెన్నకేశవరావు, వెంకటాద్రి ప్రభాకర్, కృష్ణారెడ్డి, భిక్షం, బోధనేతర సిబ్బంది అల్లా భిక్షం, బహదూర్, నారాయణ పాల్గొన్నారు.

# డ్రైవర్లు దృష్టి లోపాలు రాకుండా జాగ్రత్త పడాలి: సీపీ సంప్రీత్ సింగ్



వరంగల్, ఫిబ్రవరి 27: ప్రజా రవాణా రంగంలో ముఖ్య పాత్ర పోషిస్తున్న డ్రైవర్లు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా దృష్టి లోపాలు తలెత్తకుండా ఆహారపు అలవాట్లను మార్చుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన అరైవ్ అలైవ్ రెండవ విడత కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వరంగల్ ట్రాఫిక్ సీఐ కోడూరి సుజాత ఆధ్వర్యంలో ములుగు రోడ్డు వద్దనున్న వెంకటేశ్వర గార్డెన్స్‌లో ఆటో, లారీ డ్రైవర్లకు అవగాహణ సదస్సును నిర్వహించి, ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరై ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆటో, లారీ డ్రైవర్లను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఆరోగ్యాన్ని, దృష్టిని కాపాడుకోవడానికి కనీస జాగ్రత్తలు పాటించాలన్నారు. డ్రైవర్లు మాత్రం ఈ విషయాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన సూచించారు. నిత్యం రోడ్డు ప్రయాణాలలో జీవితాన్ని గడిపే డ్రైవర్లు తమ జాగ్రత్తతో పాటుగా ప్రయాణికుల కాపాడటం కోసం ఈ జాగ్రత్తలు ఖచ్చితంగా పాటించాలని అన్నారు. ప్రాంతీయ నేత్ర వైద్యశాల, శరత్ కంటి వైద్యశాల, కీర్తి కంటి వైద్యశాల వైద్యుల ఆధ్వర్యంలో ఈ శిబిరంలో సుమారు 400 మంది ఆటో, లారీ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు చేసి అద్దాలను అందజేవారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్రావు, ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, నర్సింహారావు, ఇన్‌స్పెక్టర్లు సీతారెడ్డి, వెంకన్న, మట్టెవాడ, ఇన్‌స్పెక్టర్ కరుణాకంరావు, కంటి వైద్య నిపుణులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ దిలీప్, రంజన్ కుమార్, హాస్పిటల్ సిబ్బంది. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 'సైబర్ సెక్యూరిటీ గ్రాండ్ ఛాలెంజ్ 2.0' విజేతలను మొత్తం రూ.6.85 కోట్ల బహుమతులతో సత్కరించిన ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ, డీఎస్‌సీఐ

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 27:'సైబర్ సెక్యూరిటీ గ్రాండ్ ఛాలెంజ్ 2.0' (సీఎస్‌జీసీ 2.0) విజేతలను ఇవాళ ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతికత (ఎంఈఐటీవై) కార్యదర్శి శ్రీ ఎస్.కృష్ణన్ సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఇండియా డేటా సెక్యూరిటీ కౌన్సిల్ (డీఎస్‌సీఐ) సహకారంతో ఎంఈఐటీవై నిర్వహించింది. జాతీయ సైబర్ భద్రతా సామర్థ్యాన్ని బలోపేతం చేయటం, కీలక సాంకేతిక రంగాల్లో నైపుణ్యాన్ని పెంపొందించటం ద్వారా సురక్షితమైన, పటిష్టమైన డిజిటల్ వ్యవస్థకు మద్దతివ్వటం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.

మొత్తం రూ.6.85 కోట్లను బహుమతిగా అందించిన సైబర్ సెక్యూరిటీ గ్రాండ్ ఛాలెంజ్ 2.0 దేశంలోనే అత్యంత కీలకమైనది. ప్రభుత్వ మద్దతుతో సైబర్ సెక్యూరిటీ ఇన్నోవేషన్ ఛాలెంజిలలో ఇది ఒకటిగా నిలిచింది. సైబర్ సెక్యూరిటీ గ్రాండ్ ఛాలెంజ్ 2.0 విజేతలకు ట్రోఫీలతో పాటు కోటి రూపాయల నగదు బహుమతిని.. మొదటి, రెండో రన్నరప్‌లకు రూ.50 లక్షలు, రూ.25 లక్షల చొప్పున అందించారు.

జనవరి 2025లో మైగవ్ వేదిక ద్వారా ప్రారంభించిన సైబర్ సెక్యూరిటీ గ్రాండ్ ఛాలెంజ్.. దేశంలో ఆవిష్కరణలు, వ్యవస్థాపకతను ప్రోత్సహించటంలో ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది. ఆరు కీలక రంగాలైన.. ఏపీఐ భద్రత, డేటా సెక్యూరిటీ, వేరబుల్ డివైస్ సెక్యూరిటీ అండ్ ప్రైవసీ, క్లోన్.. నకిలీ యాప్‌లను తగ్గించటం, ప్రమాదాన్ని గుర్తించటం, తక్షణ స్పందనకు ఏఐ, భవిష్యత్ తరం బయోమెట్రిక్ వ్యవస్థల భద్రత వంటి వాటిల్లో నూతన ఆవిష్కరణలను ఇది ప్రోత్సహిస్తుంది. అంకుర సంస్థలు రూపొందించిన పరిష్కారాల మేధో సంపత్తి హక్కులు (ఐపీఆర్) సంబంధిత కంపెనీలకు చెందటం ఈ కార్యక్రమం ప్రత్యేకత.

నాలుగు దశల్లో నిర్వహించిన ఈ పోటీలోని ప్రతి స్థాయిలో ప్రగతిశీల మూల్యాంకనం, ఆర్థిక సహకారం అందించారు. ప్రతి సమస్య పరిష్కారానికి ఆరుగురు చొప్పున, మొత్తం 36 అంకుర సంస్థలను ఎంపిక చేశారు. ఎంపికైన అంకుర సంస్థలు పరిష్కారాలను మెరుగుపరచుకునేందుకు, అభివృద్ధి చేయటానికి ఒక్కో సంస్థకు రూ.5 లక్షల గ్రాంట్‌ను అందించారు. కనీసం ఆమోదిం చదగిన దశలో ఈ అంకుర సంస్థలు క్రియాత్మక నమూనాలను తయారు చేయటానికి అవసరమైన సాంకేతిక, వాణిజ్య మార్గదర్శ కత్వాన్ని పొందాయి. ప్రతి సమస్య పరిష్కారానికి ముగ్గురి చొప్పున 18 అంకుర సంస్థలు తుది దశకు చేరుకున్నాయి. విజేత అంకుర సంస్థలకు ఒక్కొక్కటికీ రూ.10 లక్షల చొప్పున అందించారు. ఈ దశలో పరిష్కారాలను పరిశీలించి, ధ్రువీకరించిన తర్వాత ఐదు అంకుర సంస్థలను ఎంపిక చేసి ఒక్కోదానికి రూ.25 లక్షల చొప్పున అందించారు. చివరగా గో-టు-మార్కెట్ దశలో వాణిజ్య సంసిద్ధత, విస్తరణ, మార్కెట్ అవకాశాలను అంచనా వేసి, మూడు అంకుర సంస్థలను తుది విజేతలుగా ప్రకటించారు. పోటీలో పాల్గొన్న స్టార్టప్‌లు ఉత్పత్తిని మెరుగుపరచుకోవటానికి, వినియోగ సామర్థ్యాన్ని, మార్కెట్ సంసిద్ధతను పెంపొం దించుకోవటానికి నిరంతర సాంకేతిక, వాణిజ్య మార్గదర్శకత్వాన్ని పొందాయి.

ఎంఈఐటీవై కార్యదర్శి శ్రీ ఎస్.కృష్ణన్ మాట్లాడుతూ.. "దేశంలో బలమైన స్వదేశీ భద్రత సామర్థ్యాన్ని పెంపొందించే దిశగా సైబర్ సెక్యూరిటీ గ్రాండ్ ఛాలెంజ్ 2.0 కీలక ముందడుగు. దేశీయ నైపుణ్యం అత్యంత అవసరమైన రంగాల్లో సైబర్ సెక్యూరిటీ ఒకటి. సైబర్ భద్రతలో స్వదేశీ సాంకేతికత కీలకమైనది. నిరంతరం మారుతున్న సాంకేతికతతో భద్రతాపరమైన సవాళ్లు ఎదుర్కోవటం వాస్తవం. కాబట్టి దేశీయ వ్యవస్థతో అభివృద్ధి చేసిన పరిష్కారాలతో మనం సిద్ధంగా ఉండాలి. కచ్చితమైన మూల్యాంకన ప్రక్రియ ద్వారా ఈ ఛాలెంజ్‌ను నిర్వహించారు. ఇందులో విద్యార్థుల నేతృత్వంలోని బృందాలు, అంకుర సంస్థలు, మహిళా పారిశ్రామికవేత్తలు పెద్దఎత్తున పాల్గోవటం ప్రోత్సాహకరంగా ఉంది. ఈ పోటీలో రూపొందించిన సమస్య పరిష్కారాలు నేటి డేటా ఆధారిత ఆర్థిక వ్యవస్థకు సముచితంగా ఉన్నాయి. ముఖ్యంగా ఏపీఐల వంటి విధానాల ద్వారా డేటా షేరింగ్ పెరుగుతున్న నేపథ్యంలో పటిష్టమైన డేటా రక్షణ, భద్రతా ప్రమాణాలు తప్పనిసరి. శాశ్వత ప్రాతిపదికన దేశీయ సామర్థ్యాన్ని పెంపొందించుకోవటానికి ఈ కారయక్రమం గొప్ప అవకాశం. ఈ వేగాన్ని మున్ముందు కూడా కొనసాగించాలి. సైబర్ సెక్యూరిటీ రంగంలో స్వదేశీ పరిజ్ఞానాన్ని పెంపొందించటానికి, నిరంతర సహకారం ద్వారా సంస్థాగత, వ్యవస్థ సామర్థ్యాన్ని బలోపేతం చేయటానికి ఎంఈఐటీవై కట్టుబడి ఉంది" అని పేర్కొన్నారు.

# న్యూఢిల్లీలో విజయవంతంగా ముగిసిన భారత్-ఇజ్రాయెల్ ఎఫ్‌టీఏ తొలి విడత చర్చలు

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 27: భారత్-ఇజ్రాయెల్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ)పై ఫిబ్రవరి 23 నుంచి 26 వరకు న్యూఢిల్లీలో జరిగిన మొదటి విడత చర్చలు ఇవాళ విజయవంతంగా ముగిశాయి. వాణిజ్యం, ఆర్థిక సహకారాన్ని పెంపొందించే అంశాలపై చర్చలకు రూపొందించిన అధికారిక విధివిధానాల(టీఓఆర్)పై నవంబర్ 2025లో సంతకాలు జరిగాయి.

రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రస్తుతం ఇజ్రాయెల్‌లో ఉన్న భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 25 ఫిబ్రవరి 2026న జెరూసలెంలోని నెసెట్ ప్రత్యేక ప్లీనరీ సమావేశంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఇరుదేశాల మధ్య ఇప్పటివరకు వినియోగించుకోని వాణిజ్య సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో ఉపయోగించుకునేందుకు ప్రతిష్టాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని వీలైనంత త్వరగా ఖరారు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

భారత్‌కు వచ్చిన ఇజ్రాయెల్ ప్రతినిధి బృందంతో 24 ఫిబ్రవరి 2026న కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ సమావేశమయ్యారు. వాణిజ్యం, ఆవిష్కరణలు, వృద్ధి రంగాల్లో కొత్త అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఇరుపక్షాలు పనిచేయాలని, తద్వారా రెండు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని స్పష్టం చేశారు. ఆధునిక, సమగ్ర, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఉండే వాణిజ్య ఒప్పందానికి ఇరుదేశాలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

నాలుగు రోజుల పాటు జరిగిన చర్చల్లో వస్తు, సేవల వాణిజ్యం, వస్తువుల మూల స్థాన నియమావళి, శానిటరీ, ఫైటో శానిటరీ చర్యలు, వాణిజ్యానికి సాంకేతిక అడ్డంకులు, సుంకాల విధానాలు, మేధో సంపత్తి హక్కులు, డిజిటల్ వాణిజ్యం వంటి విస్తృతమైన అంశాలపై ఇరుదేశాలు చర్చించాయి. నిర్మాణాత్మకంగా, భవిష్యత్ ప్రణాళికతో ఈ చర్చలు జరిగాయి. సమగ్ర, సమతుల్య, ఇరు పక్షాలకు ప్రయోజకర ఒప్పందాల కోసం చర్చలు జరపాలని ఇరుదేశాల లక్ష్యాన్ని స్పష్టం చేశాయి. తదుపరి విడత ప్రత్యక్ష చర్చలు మే 2026లో ఇజ్రాయెల్‌లో జరగనున్న నేపథ్యంలో అంతకన్నా ముందుగా వర్చువల్ పద్ధతిలో చర్చలను కొనసాగించటానికి ఇరుపక్షాలు అంగీకరించాయి.

2024-25 ఆర్థిక సంవత్సరంలో ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక వస్తు వాణిజ్యం సుమారు 3.62 బిలియన్ డాలర్లు. భారత్, ఇజ్రాయెల్‌లో వ్యాపారాలకు స్థిరమైన, అంచనా వ్యవస్థను అందించటం ద్వారా వాణిజ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రతిపాదిత ఎఫ్‌టీఏ అవకాశం కల్పిస్తుంది. యంత్రాలు, రసాయనాలు, వస్త్రాలు, వ్యవసాయం, వైద్య పరికరాలు, అధునాతన సాంకేతికతలు వంటి కీలక రంగాల్లో ఇప్పటికీ వినియోగించుకోని సామర్థ్యం ఉందని ఇరుపక్షాలు గుర్తించాయి. ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయటానికి, వాణిజ్య భాగస్వాములకు నూతన అవకాశాలను సృష్టించటానికి ఇరుదేశాలు ఇస్తున్న ప్రాధాన్యతను విజయవంతమైనన మొదటి విడత చర్చలు ప్రతిబింబిస్తున్నాయి.

# వ్యవసాయంలో ఆధునిక సాంకేతికత వినియోగం: మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి, ఫిబ్రవరి 27:ఏపీ అసెంబ్లీలో వ్యవసాయ బడ్జెట్‌పై మంత్రి అచ్చెన్నాయుడు ప్రసంగించారు. వ్యవసాయంలో డీప్ టెక్నాలజీ, కృత్రిమ మేధ, డ్రోన్ల వంటి ఆధునిక సాంకేతికతలను వినియోగిస్తున్నామని తెలిపారు. గత సంవత్సరం 11.64 శాతం వృద్ధి రేటును సాధించామని తెలిపారు. ఈ సంవత్సరం 16 శాతం వృద్ధి రేటును లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా సాగు సమాచారాన్ని అందుబాటులో ఉంచామని చెప్పారు. 'రైతన్నా మీకోసం' పేరుతో ఇటీవల వారోత్సవాలు నిర్వహించామన్నారు. 22.5 లక్షల పంపుసెట్లకు పగటిపూట 9 గంటల విద్యుత్ అందిస్తున్నామని, ఉచిత విద్యుత్ కోసం రూ.13,720 కోట్లు ఖర్చు చేస్తున్నామని మంత్రి వివరించారు.వరి, చెరకు వంటి పంటలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఖరీఫ్ సాగు లక్ష్యం 31.21 లక్షల హెక్టార్లు కాగా, 33.03 లక్షల హెక్టార్లు సాగు జరిగిందన్నారు. రబీలో 22.08 లక్షల హెక్టార్లు సాగైందని తెలిపారు. యాంత్రీకరణ, డిజిటలైజేషన్‌పై దృష్టి సారించామని చెప్పారు. గతేడాది చాలా పంటల ధరలు తగ్గిపోయాయని, పొగాకు వంటి పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేసి చరిత్ర సృష్టించామని చెప్పారు. మిర్చి ధర తగ్గినప్పుడు జగన్ గుంటూరు వెళ్లి ఆందోళన చేశారని, కానీ ఈ ఏడాది ధర పెరిగినప్పుడు ప్రభుత్వాన్ని ప్రశంసించాలి కదా అని వ్యాఖ్యానించారు. ష్రింప్ ఎక్స్‌పోర్టుల్లో అమెరికా సుంకాల వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని అనుకున్నామని, కానీ ఇప్పుడు సుంకాలపై రిలాక్సేషన్ వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ హార్టికల్చర్ చేసేందుకు ముందుకు వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందోని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు.

## వైసీపీ హయాంలో గృహనిర్మాణశాఖ నిర్వీర్యం: మాజీ మంత్రి

గృహనిర్మాణం, ప్రజాసంబంధాలు, సమాచార శాఖలపై మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ.. 2019-24 మధ్య గృహనిర్మాణ శాఖ నిర్వీర్యమైపోయిందని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో పట్టుమని 100 మంది కూడా ఒక కాలనీలో నివసించే పరిస్థితి లేదన్నారు. 4 లక్షల ఇళ్లను గతంలో అధికారంలో ఉండగా పూర్తి చేశామని తెలిపారు. 2 లక్షల 26 వేల టిడ్కో ఇళ్లు పూర్తయినా పంపిణీ చేయకుండా జగన్ పేదల సొంతింటి కలను ఛిద్రం చేశారని ఆరోపించారు. తన నియోజకవర్గంలో 70-80 శాతం ఇళ్లు ఖాళీగా ఉన్నాయని.. చివరకు అవి నిరర్థక ఆస్తులుగా మిగిలిపోతున్నాయని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 15 వేల ఇళ్లు నిరర్థకంగా మిగిలాయన్నారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం 20 నెలల్లోనే 3 లక్షల ఇళ్లు ప్రారంభించిందని తెలిపారు. ఉగాదికి మరో 5 లక్షల ఇళ్లు ప్రారంభించాలని నిర్ణయించామని తెలిపారు. ఎన్టీఆర్ గృహనిర్మాణం కింద రూ.900 కోట్ల బకాయిలు జగన్ ఇవ్వలేదన్నారు. స్థలాలు, ఇళ్లకు దరఖాస్తులు తీసుకున్నామన్నారు. ఎక్కడ ఎన్ని ప్లాట్‌లు ఖాళీగా ఉన్నాయో చూసి ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. 2019-24 మధ్య అవినీతిని విచారించి, పేదలకు సొంతింటి కల నెరవేర్చుతారని అనుకుంటున్నామని అన్నారు. హౌసింగ్‌కు రూ.6,350 కోట్లు కేటాయించడం ఆనందించదగ్గ విషయమని కాల్వ శ్రీనివాసులు చెప్పారు.

# సమాచార హక్కు చట్టం దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు

## -రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్ హెచ్చరిక

సంగారెడ్డి ఫిబ్రవరి 27: సమాచార హక్కు చట్టాన్ని దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్ హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తూనికలుకొలతల శాఖ కార్యాలయాల్లో ఫిర్యాదుదారులకు అందుబాటులో ఉండే విధంగా అవసరమైన సమాచారాన్ని తప్పనిసరిగా ఉంచాలని ఆయన ఆదేశించారు.శుక్రవారం సంగారెడ్డిలో తూనికలు-కొలతల శాఖకు సంబంధించిన ఫిర్యాదులపై కేసుల విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం-2005కు అనుగుణంగా పౌరసేవ పత్రమును తెలంగాణ రాష్ట్రంలోని 52 తూనికలు-కొలతల శాఖ కార్యాలయాల్లో ఫిర్యాదుదారులకు స్పష్టంగా కనిపించే విధంగా ఏర్పాటు చేయాలని సూచించారు

# తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించండి : చాహత్ బాజ్ పాయ్



వరంగల్, ఫిబ్రవరి 27: వేసవి కాలంలో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ఇంజినీరింగ్, పబ్లిక్ హెల్త్, ఇరిగేషన్, మిషన్ భగీరథ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ధర్మసాగర్ లోని నీటి శుద్ధీకరణ కేంద్రాలను, వరంగల్, హన్మకొండ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలకు తాగునీరు సరఫరా చేసే తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వేసవి కాలం దృష్ట్యా వాటర్ లభ్యతను గురించి అధికారులను అడుగగా టీఎంసీ నీటి నిల్వలు అందుబాటులో ఉంటే కనీసం 3 నెలల పాటు నగర అవసరాలకు సరిపోతాయని తెలిపారు.

రిజర్వాయర్‌లో గల వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్ ను పరిశీలించిన కలెక్టర్ నగర పరిధిలో పునరుద్ధరించడానికి గల అవకాశాలను పరిశీలించాలని జిడబ్ల్యుఎంసి ఇంజినీరింగ్ అధికారులను సూచించారు. ఇరిగేషన్ ఫేజ్ 3లో భాగంగా దేవాదుల నుండి ధర్మసాగర్ వచ్చే నీటి సరఫరా తీరును పరిశీలించి అక్కడి నుండి చేరే నీటి పరిమాణాన్ని అడిగి తెలుసుకున్నారు. నీటి నాణ్యత ను నిర్ధారించే విధానాలను ల్యాబ్ లో ప్రత్యక్షం గా పరిశీలించి, నిర్వహిస్తున్న రికార్డులను తనిఖీ చేశారు.

అనంతరం తహశీల్దార్ కార్యాలయాన్ని, మండల ప్రజాపరిషత్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ రామాంజనేయులు, ఎన్ఐటి మాజీ ప్రొఫెసర్ డా.పాండురంగారావు, ఇరిగేషన్ ఈఈ మంగీ లాల్, తహశీల్దార్ సదానందం, ఎంపిడివో అనిల్ కుమార్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ చట్టాలకు లోబడి ఇసుక వేలం నిర్వహించాలి



జై నూర్, ఫిబ్రవరి 27: ఏజెన్సీ ప్రాంతాలలోచట్టాలకు లోబడి ఇసుక వేలంపాట వేయాలని ప్రధాన్ పురోహిత్ సంఘం మండల కార్యదర్శి కనకరామ్ శుక్రవారం మండల తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ద్వారా ఇసుక వేలంపాట వేస్తే ఆదివాసేతరులు పాల్గొనే అవకాశం ఉందని వెల్లడించారు.

బినామీ పేర్లతో మండల కేంద్రంలో లైసెన్స్ లేకుండా అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని ఆరోపించారు. ఈ విషయంలో అధికారులు పట్టించుకోవాడం లేదని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టాన్ని అమలు కావడం లేదని అన్నారు ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులను ఆసరాగా చేసుకొని కొంతమంది ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని ఆరోపించారు. ఇసుక వేలంపాటలో అసలైన ఆదివాసులకు అన్యాయం జరుగుతుందని వివరించారు.

# రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడలలో సత్తా చాటిన విద్యార్థులు



ఖమ్మం, ఫిబ్రవరి 27:మండలంలోని నైన్ పాక ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడలలో పాల్గొని సాఫ్ట్ బాల్ క్రీడలో భూపాలపల్లి జిల్లాకు రాష్ట్రస్థాయిలో మూడవ స్థానం సాధించడంలో విద్యార్థులు కీలకపాత్ర వహించారని ప్రధానోపాధ్యాయురాలు ఊర్మిళ గురువారం తెలిపారు. రాష్ట్రస్థాయి సీఎం కప్ సాఫ్ట్బాల్ క్రీడలలో ఎస్. వర్షిత్, డి .సనత్ సూర్య, కె .స్వేచ్ఛ, టి. వాగ్దేవి పాల్గొని భూపాలపల్లి జిల్లాకు తృతీయ స్థానం సాధించడంలో కీలకపాత్ర వహించారన్నారు. రాష్ట్రస్థాయి సీఎం కప్ సాఫ్ట్. హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో రాష్ట్రస్థాయి బేస్బాల్ క్రీడలో పి .భరత్ ,కే.రాజు ,పి .పవన్, కళ్యాణ్ ,జి. మధువర్యా పాల్గొన్నారు . ఖమ్మంలో జరిగిన రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ లో ఎం శివకుమార్ పాల్గొన్నారు. .ఈకార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సుధాకర్, ప్రణీత,పల్లవి ,రఘు ,రాజయ్య ,నాగరాజు, రఘునాథ్ ,శ్రీనివాస్, ఓదేలు ,సిఆర్పి తిరుపతి పాల్గొన్నారు.

# బాల్కసుమన్ బెయిల్ పిటిషన్‌పై వాదనలు మార్చి 2 కు వాయిదా

మంచిర్యాల, ఫిబ్రవరి 27: చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ బెయిల్ పిటిషన్ సోమవారానికి వాయిదా పడింది . మంచిర్యాల జిల్లా కోర్టులో బెయిల్ పిటిషన్‌పై శుక్రవారం మరోసారి వాదనలు జరిగాయి. కాంగ్రెస్ ప్రభుత్వం క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పాలక వర్గం ఎన్నికల సమయంలో బాల్కసుమన్, బీఆర్ఎస్ నాయకులపై కేసులు విధించి జైలులో పెట్టారు.

శుక్రవారం బాల్క సుమన్ కస్టడీ పిటిషన్‌ను మంచిర్యాల జిల్లా కోర్టు డిస్మిస్ చేసింది. బాల్క సుమన్‌ను కస్టడీలోకి తీసుకోవడానికి బలమైన ఆధారాలు లేవని న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో కస్టడీ పిటిషన్‌ను తిరస్కరించింది. అయితే బెయిల్ పిటిషన్‌పై సాయంత్రం కోర్టు విచారించి సోమవారానికి వాయిదా వేసింది.

మంచిర్యాల జిల్లాలోని క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ , సీపీఐ సభ్యులు కలిసి అత్యధిక సంఖ్యల్లో కౌన్సిలర్లను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించవలసిన పాలకవర్గం ఎన్నికల్లో కాంగ్రెస్ కుట్ర పన్ని బీఆర్ఎస్ గెలుపొందకుండా అడ్డుకున్నారు.

# భారత అంతరిక్ష వ్యవస్థకు సైబర్ కవచం...

## 'ఎస్ఐఏ-ఇండియా.. సెర్ట్-ఇన్ సంయుక్త మార్గదర్శకాలు జారీ

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 27:భారత అంతరిక్ష రంగంలోని ఉపగ్రహ సమాచార వ్యవస్థలు సహా అంతరిక్ష సైబర్ భద్రత అత్యంత ప్రధానం. ఈ కమ్యూనికేషన్ వ్యవస్థలు మారుమూల, వ్యూహాత్మక ప్రాంతాల అనుసంధానంలో కీలక తోడ్పాటునిస్తాయి. జాతీయ భద్రత కార్యకలాపాలకు మద్దతు, విపత్తు ప్రతిస్పందన విధానాల బలోపేతం సహా నావిగేషన్-ప్రసార సేవల సౌలభ్యం కల్పిస్తాయి. అంతేకాకుండా దేశాభివృద్ధి, పునరుత్థాన సామర్థ్యం ఇనుమడించేందుకు తగిన విస్తృత శ్రేణి ఆర్థిక కార్యకలాపాలకు దోహదం చేస్తాయి.

ఈ నేపథ్యంలో అంతరిక్ష కమ్యూనికేషన్ సంపద భద్రత, భారత అంతరిక్ష వ్యవస్థ పునరుత్థానానికి దోహదం చేసే దిశగా అంతరిక్ష సైబర్ భద్రత కోసం 'ఎస్ఐఏ-ఇండియా' సహకారంతో కేంద్ర ఎలక్ట్రానిక్స్-సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ (మెయిటీ) పరిధిలోని ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సెర్ట్-ఇన్) విభాగం ఒక సమగ్ర చట్రంతోపాటు మార్గదర్శకాలను రూపొందించింది. ఈ నెల 24 నుంచి 26 వరకు న్యూఢిల్లీలో నిర్వహించిన "డెఫ్‌శాట్ కాన్ఫరెన్స్ అండ్ ఎక్స్‌పో-2026"లో ఈ మార్గదర్శక పత్రాన్ని ఆవిష్కరించారు.

అంతరిక్ష రంగంలో సైబర్ భద్రత సంసిద్ధతను పెంచడం లక్ష్యంగా సలహా పత్రం రూపంలో ఈ మార్గదర్శకాలను రూపొందించారు. ప్రభుత్వ సంస్థలు, ఉపగ్రహ సేవా ప్రదాతలు, గ్రౌండ్ స్టేషన్ ఆపరేటర్లు, పరికరాల విక్రేతలు, ప్రైవేట్ అంతరిక్ష సంస్థలు సహా అంతరిక్ష వ్యవస్థలోని విభిన్న భాగస్వాములకు మద్దతిచ్చే విధంగా ఈ సాలోచనాత్మక చట్రానికి రూపమిచ్చారు. నిర్దిష్ట సైబర్ భద్రత సూత్రాలు, నియంత్రణలపై సిఫారసుల తోపాటు విస్పష్ట బాధ్యతల నిర్దేశం ద్వారా అంతరిక్ష రంగంలో పునరుత్థాన సామర్థ్యం, జవాబుదారీతనం, చురుకైన ముప్పు నిర్వహణ సంస్కృతిని పెంచేందుకు ఈ మార్గదర్శకాలు తోడ్పడతాయి.

ఈ సందర్భంగా 'సెర్ట్-ఇన్' డైరెక్టర్ జనరల్ డాక్టర్ సంజయ్ బెహల్ మాట్లాడుతూ- "దేశవ్యాప్తంగా అన్ని రంగాల్లో సైబర్ పునరుత్థాన సామర్థ్య బలోపేతం విషయంలో మేం స్థిరంగా కృషి చేస్తున్నాం. దేశ సాంకేతిక సార్వభౌమాధికారం, భవిష్యత్తు వృద్ధి దిశగా ఉపగ్రహ కమ్యూనికేషన్ నెట్‌వర్క్ సహా అంతరిక్ష వ్యవస్థల వ్యూహాత్మక ప్రాముఖ్యాన్ని మేం గుర్తించాం. తదనుగుణంగా వేగంగా ముంచుకొస్తున్న, నానాటికీ పెరుగుతున్న అత్యాధునిక సైబర్ ముప్పులను నిరోధించడంలో ఈ సమగ్ర మార్గదర్శకాలు తోడ్పడ తాయి. ఈ మేరకు ఉపగ్రహ నెట్‌వర్క్, గ్రౌండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, అంతరిక్ష సంబంధిత సరఫరా వ్యవస్థలు, జాతీయ అంతరిక్ష సంపద రక్షణ కోసం అన్ని రకాల పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటూ ఏకీకృత, భవిష్యత్త-దార్శనిక చట్రం రూపకల్పనకు దోహదం చేస్తాయి.

అనంతరం 'ఎస్ఐఏ -ఇండియా' ప్రెసిడెంట్ డాక్టర్ సుబ్బారావు పావులూరి ప్రసంగిస్తూ- "ఏ రంగంలోనైనా సైబర్ పునరుత్థాన సామర్థ్య బలోపేతానికి ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం సహా పరిగణనీయ పారిశ్రామిక సంస్థల అభిప్రాయాలు కీలకం. ఈ మేరకు 'సెర్ట్-ఇన్', 'ఎస్ఐఏ-ఇండియా' జారీ చేసిన ఈ సంయుక్త మార్గ దర్శక పత్రం సమగ్ర, సహకార విధానాన్ని ప్రతిబింబిస్తోంది. పారిశ్రామిక రంగ దృక్కోణాన్ని నిశిత సైబర్ భద్రత నైపుణ్యంతో 'సెర్ట్-ఇన్' అనుసంధానిస్తుంది. తద్వారా భారత అంతరిక్ష రంగ సైబర్ భద్రత స్థితిగతులను కొనసాగించడంలోనే కాకుండా ముంచుకొస్తున్న డిజిటల్ ముప్పు లను ఎదుర్కొనేలా సంసిద్ధతకు ఉత్తేజమివ్వడంలో ఈ మార్గదర్శకాలను ఓ కీలక మలుపుగా పరిగణించవచ్చు" అని పేర్కొన్నారు.

'ఎస్ఐఏ-ఇండియా' డైరెక్టర్ జనరల్ శ్రీ అనిల్ ప్రకాష్ మాట్లాడుతూ- "జాతీయ అంతరిక్ష వ్యవస్థ విస్తరిస్తున్న నేపథ్యంలో సైబర్ భద్రత మరింత పరిణామశీలం కావాల్సిన అవసరం ఎంతయినా ఉంది. ఈ మేరకు తదుపరి సాంకేతికతపై సాలోచన స్థాయి నుంచి భద్రతకు పరిపూర్ణ హామీ దిశగా కీలక స్తంభాల్లో ఒకటిగా సైబర్ భద్రత రంగం ముందడుగు వేయాలి. ఈ నేపథ్యంలో ఉపగ్రహాలు, క్షేత్రస్థాయి మౌలిక సదుపాయాలు, సరఫరా వ్యవస్థలలో పునరుత్థానాన్ని 'సెర్ట్-ఇన్'తో మేం సంయుక్తంగా రూపొందించిన ఉమ్మడి చట్రం సంస్థాగతీకరిస్తుంది. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ వేళ 1.5 మిలియన్లకు పైగా సైబర్ దాడి ప్రయత్నాలు నమోదయ్యాయి. అలాగే, ప్రభుత్వ నెట్‌వర్క్‌లపై దాడులు దాదాపు 7 రెట్లు పెరిగాయి. ఇటువంటి ప్రమాదకర పరిస్థితుల నడుమ కీలక మౌలిక సదుపా యాలతో పాటు పారిశ్రా మిక రంగం కూడా దుర్బల స్థితిలో ఉంటుంది. అందువల్ల సానుకూల నమూనాలపై ఆధార పడటమే కాకుండా ముంచు కొస్తున్న ముప్పులు, సాంకేతిక ప్రగతికి ప్రతిస్పందనగా పారి శ్రామి రంగంతో సంప్రదింపుల ద్వారా ఈ మార్గదర్శకాలు కాలాను గుణంగా మెరుగవుతాయి. మరోవైపు సురక్షిత డిజైన్ల రూపకల్పన విధానాలతోపాటు జాతీయ భద్రతకు తగినట్లుగా ఆవిష్కరణల రూపకల్పనపై పరిశ్రమ దృష్టి సారించాల్సి ఉంది" అని స్పష్టం చేశారు.

సెర్ట్-ఇన్:

సైబర్ ముప్పు సంఘటనలపై సకాలంలో ప్రతిస్పందించే జాతీయ సంస్థగా 'ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం' (సెర్ట్-ఇన్)ను 'ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం-2000లోని సెక్షన్ 70బి కింద కేంద్ర ఎలక్ట్రానిక్స్-సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ పరిధిలో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సైబర్ భద్రత ముప్పు సంఘటనలపై సకాలంలో ప్రతిస్పందించేందుకు వీలుగా 'సెర్ట్-ఇన్' 24 గంటలూ పనిచేసే 'హెల్ప్ డెస్క్'ను నిర్వహిస్తుంది. ముప్పుల నివారణ-ప్రతిస్పందన సేవలు సహా భద్రత నాణ్యత నిర్వహణ సేవలను కూడా ఈ విభాగం అందిస్తుంది.

'ఎస్ఐఏ-ఇండియా'

దేశంలో అంతరిక్ష పరిశ్రమ ప్రయోజనాలకు ఉద్దేశించిన లాభాపేక్ష రహిత సంస్థ 'ఎస్ఐఏ-ఇండియా'. ఈ సంస్థలో ఉపగ్రహ నిర్వాహకులు, తయారీదారులు, సరఫరాదారులు, అంకుర సంస్థలు, విద్యా సంస్థలు, న్యాయ సంస్థలు కూడా సభ్యులుగా ఉన్నాయి. ఈ పరిశ్రమ గళంగా పని చేయడమే కాకుండా విధాన రూపకల్పన, నియంత్రణ సంస్థలకు పరిశ్రమ ప్రయోజనాలపై సూచనలు ఇస్తుంటుంది. అలాగే, అంతర్జాతీయ భాగస్వామ్యాలు ఏర్పరచుకోగల వేదికగా ప్రభుత్వంతో సంధానానికి దోహదం చేస్తుంది.

# అధీకృత ఆధార్ కేంద్రాలను గూగుల్ మ్యాపుల్లో ప్రదర్శించడానికి గూగుల్‌తో చేయి కలిపిన యూఐడీఏఐ

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 27: భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ), గూగుల్ పరస్పరం చేతులు కలిపాయి. దీంతో అధీకృత ఆధార్ కేంద్రాలను గూగుల్ మ్యాప్స్‌లో ప్రదర్శించడానికి అవకాశం ఏర్పడనుంది. ఇది ప్రజలకు దేశం నలుమూలలా సేవల లభ్యతను సరళతరం చేయడంతో పాటు, వారికి ఎంతో సౌకర్యవంతంగా కూడా ఉంటుంది.

ఆధార్ కేంద్రాలనూ, అక్కడి సేవల్ని గుర్తించడానికి పౌరులకు వీలవుతుంది. ఉదాహరణకు.. ఆధార్ వ్యవస్థలో వయోజనులను చేర్పించడం, పిల్లలను చేర్పించడం లేదా చిరునామా, మొబైల్ సంఖ్యను సరి చేయడం వంటి సేవల్ని అందిస్తున్న కేంద్రాల సమాచారాన్ని ప్రజలు తెలుసుకోవచ్చు.

దీనికి తోడు, కేంద్ర లభ్యతకు సంబంధించిన సమాచా రాన్ని కూడా తెలియజే యనున్నారు. దివ్యాంగజనులకు ఏయే సదుపాయాలు కల్పించారు, వాహనాలను నిలిపి ఉంచడానికి ఏర్పాట్లు, ఆయా కేంద్రాల పని వేళల వంటి వివరాలను ఆయా సేవలు లభ్యతను బట్టి ఉంటుంది. ఫలితంగా స్థానికులకు ఇదివరకటితో పోలిస్తే ఎక్కువ సౌకర్యవంతంగా ఉంటుంది.

రాబోయే కొన్ని నెలల్లో ఈ సౌకర్యం అందుబాటులోకి వస్తుందని భావిస్తున్నారు.

దేశమంతటా అత్యాధునిక ఆధార్ సేవా కేంద్రాలు (ఏఎస్‌కేస్) సహా 60,000 కన్నా ఎక్కువ ఆధార్ కేంద్రాలకు ఎలాంటి ఇబ్బందులనూ ఎదుర్కోకుండా ప్రజలు చేరుకొనేటట్లుగా చూసే, ఇప్పటితో పోలిస్తే ప్రజలకు అధిక సౌకర్యవంతంగా ఉండే, దుష్ప్రచారాన్ని తిప్పికొట్టే ఉద్దేశాలతో ఈ సహకారాన్ని తీర్చిదిద్దనున్నారు. దీంతో యూజర్లు గూగుల్ మ్యాప్స్ సాయంతో వెదకితే వారికి ధ్రువీకరించిన ఆధార్ కేంద్రాలు ఎక్కడ ఉన్నదీ తెలియజేయడం సాధ్యపడుతుంది.

యూఐడీఏఐ ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈఓ) శ్రీ భువనేశ్ కుమార్ మాట్లాడుతూ, "ఆధార్ సంఖ్యను కలిగి ఉన్న వారికి జీవన సౌలభ్యాన్ని మెరుగుపరచడంపై యూఐడీఏఐ సదా శ్రద్ధ తీసుకుంటోంది.

ఈ సమన్వయాన్ని ఏర్పరుచుకోవడంతో అధీకృత ఆధార్ కేంద్రాలు ఎక్కడున్నదీ తెలుసుకోవడం ఇక సులభతరం, వేగవంతం కావడంతో పాటు మరింత పారదర్శకంగా కూడా మారుతుంది" అన్నారు.


ఈ సమన్వయం తదుపరి దశలో, కేంద్రం వారీగా సమాచారాన్ని నిర్వహించడానికీ, ప్రజల స్పందన విషయంలో నేరుగా సమాధానమివ్వడానికీ గూగుల్ బిజినెస్ ప్రొఫైల్‌ను యూఐడీఏఐ ఉపయోగించుకోనుంది. ఫలితంగా పారదర్శకత్వం, ప్రతిస్పందన ప్రధాన సేవల తాలూకు అనుబంధ విస్తారిత వ్యవస్థ ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుంది.

ఈ భాగస్వామ్యాన్ని ఉపయోగించుకొని రాబోయే కాలంలో గూగుల్ మ్యాప్స్ సాయంతో నేరుగా అపాయింట్‌మెంట్ బుకింగుకు అవకాశం ఉంటుందేమో పరిశీలిస్తారు.

అదే జరిగితే పౌరులకు ఆధార్ కేంద్ర సందర్శనలో మరింత వెసులుబాటు దొరుకుతుంది.

"ధ్రువీకృత ఆధార్ కేంద్రాలను ఏకీకరించడానికి యూఐడీఏఐతో చేతులు కలపడం ద్వారా, లక్షలాది నివాసులు నమ్మకమైన సేవలను అందుకోవడాన్ని మేం సులభతరం చేస్తున్నాం. ముఖ్యమైన ప్రభుత్వ సేవలకీ, అవి అందాల్సిన ప్రజలకీ మధ్య నెలకొన్న అంతరాన్ని భర్తీ చేస్తున్నాం'' అని గూగుల్ ఇండియా వ్యూహాత్మక భాగస్వామ్యాల విభాగం కంట్రీ హెడ్ రోలీ అగర్వాల్ అన్నారు.

# జగన్ హయాంలో వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోయింది: సీఎం చంద్రబాబు



అమరావతి, ఫిబ్రవరి 27:జగన్ హయాంలో వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోయిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోపణలు చేశారు. వ్యవసాయంలో జాతీయ జీడీపీలో ఏపీకి పదిశాతం వాటా ఉందని ప్రస్తావించారు. ఇవాళ(శుక్రవారం) వ్యవసాయ రంగం బడ్జెట్‌పై అసెంబ్లీలో ముఖ్యమంత్రి మాట్లాడారు. పంచసూత్రాలు, అగ్రిటెక్ ద్వారా వ్యవసాయ అభివృద్ధికి చర్యలు చేపట్టామని తెలిపారు. డిమాండ్ ఉన్న పంటలను పండించేలా రైతులకు అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.

ఫుడ్ ప్రాసెసింగ్ రంగాన్ని ప్రోత్సహించటం ద్వారా పంటలకు మంచి ధర లభిస్తుందని సీఎం చంద్రబాబు వివరించారు. ప్రతి ఏడాది రూ.13,722కోట్లను వ్యవసాయంలో ఉచిత విద్యుత్‌కు ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. భూసారం పెంచేందుకు సూక్ష్మ పోషకాలను రైతన్నలకు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. వైసీపీ హయాంలో అన్నదాత సుఖీభవం కింద రూ.7వేలు ఇస్తే... కూటమి ప్రభుత్వంలో రూ.14వేలు ఇస్తున్నామని స్పష్టం చేశారు. రైతు భరోసా పేరు చెప్పి జగన్ హయాంలో ప్రభుత్వం నుంచి వచ్చే మిగతా ప్రోత్సాహకాలూ కూడా ఆపివేసిందని ఆగ్రహించారు. ధాన్యం కొనుగోళ్లకు రూ.10వేల కోట్లకు పైగా అన్నదాతలకు ఇచ్చామని చెప్పుకొచ్చారు. రూ.1,670 కోట్ల ధాన్యం బకాయిలు తాము చెల్లించామని స్పష్టం చేశారు.

రైతన్నలు ఆత్మహత్యలు చేసుకోకుండా చర్యలు..

రైతన్నలు ఆత్మహత్యలు చేసుకోకుండా చర్యలు చేపట్టామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. అన్నదాతల ఆత్మహత్యకు గల కారణాలు తెలుసుకుని సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తున్నామని అన్నారు. కృత్రిమ మేధ వంటి ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని వివరించారు. కృత్రిమ మేధ అందించే వ్యవసాయ శాస్త్రవేత్తలను రైతుల కోసం నియమిస్తామని తెలిపారు. 8వేలకు పైగా గ్రామాల్లో 15లక్షల మంది రైతన్నలు ప్రకృతి సేద్యం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. 40లక్షల మంది అన్నదాతలను ప్రకృతి సేద్యం వైపు మళ్లించాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు.

హార్టికల్చర్ హబ్ అభివృద్ధి చేస్తాం..

రాయలసీమ ఉద్యాన పంటలకు కేంద్రంగా ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రస్తుతం ఉన్న 20లక్షల హెక్టార్లనూ.. 40లక్షల హెక్టార్లకు పెంచుతామని వివరించారు. ఉద్యాన పంటల దిగుబడులను 400మిలియన్ మెట్రిక్ టన్నుల నుంచి 1000 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచుతామని తెలిపారు. రూ.30వేల కోట్లతో ప్రత్యేక ప్రాజెక్టు ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. మౌలిక వసతుల కోసం రూ.70వేల కోట్లు ఖర్చు చేస్తామని, లక్ష కోట్ల రూపాయలతో హార్టికల్చర్ హబ్ అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ఢిల్లీ ఎన్నికలు జరపండి.. బీజేపీకి 10 కంటే ఎక్కువ సీట్లొస్తే రాజకీయాలు వదిలేస్తా : కేజ్రీవాల్




న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 27: ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాలకు సత్తా ఉంటే తక్షణం ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహించాలని, బీజేపీకి 10 కంటే ఎక్కువ సీట్లు వస్తే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకొంటానని మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాం నుంచి బయటపడ్డ అనంతరం అరవింద్ కేజ్రీవాల్ శుక్రవారం మీడియాతో మాట్లాడారు.

ఈ సందర్భంగా మోదీ, అమిత్ షా ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శలు గుప్పించారు. ఢిల్లీలో అధికారం చేపట్టిన బీజేపీ ఈ ప్రాంతాన్ని సమస్యల్లో నెట్టిందన్నారు. కేంద్ర పాలిత ప్రాంతమైన ఢిల్లీలో బీజేపీ అధికారంలో ఉన్న సంగతి తెలిసిందే. "ఢిల్లీని బీజేపీ నాశనం చేసింది. ఇక్కడ అధికారం చేపట్టాలనే ఆశతో మూడు కోట్ల ఢిల్లీ ప్రజల్ని ఇబ్బందుల్లో నెట్టారు. కావాలంటే ఢిల్లీ ప్రజల్ని వెళ్లి అడగండి. ఢిల్లీలో వాయు కాలుష్యం, యమునా నది కాలుష్యం, రోడ్ల ధ్వంసం సహా అనేక సమస్యలున్నాయి. నేను ఈ రోజు మోదీకి ఛాలెంజ్ చేస్తున్నా. మీకు సత్తా ఉంటే ఢిల్లీకి మళ్లీ ఎన్నికలు నిర్వహించండి. బీజేపీకి 10 కంటే ఎక్కువ సీట్లు వస్తే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకొంటా. ఢిల్లీ ప్రజలు మీ పాలనతో విసిగిపోయారు. ఆమ్ ఆద్మీ పార్టీని అధికారం నుంచి తొలగించేందుకు దేశంలోనే అతిపెద్ద రాజకీయ కుట్రకు బీజేపీ తెరలేపింది. దేశంతో, రాజ్యాంగంతో ఆటలాడుకున్నారు.

మోదీ దేశవ్యాప్తంగా 5,000 స్కూళ్లు నిర్మిస్తే, నేను ఢిల్లీలో 500 స్కూళ్లు కట్టా. మీరు (మోదీ) మా మీద ఎన్నో కుట్రలు చేశారు. ఈడీ, సీబీఐ, పోలీసులు, ఐటీ సహా అందరినీ మాకోసం వాడారు. జైలుకు కూడా పంపారు. కేజ్రీవాల్‌ను ఇవేవీ ఆపలేవు. చావు ఒక్కటే ఆపగలదు. ఎందుకంటే నన్ను ఏదీ, ఏమీ చేయలేదు. మోదీకి సత్తా ఉంటే అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్‌కు వ్యతిరేకంగా మాట్లాడాలి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన దగ్గరనుంచి నేను కనిపించడం లేదని చాలా మంది విమర్శిస్తున్నారు. నేను అందరిలాంటి రాజకీయ నాయకుడిని కాదు. నిజాయితీ గల మనిషిని. అందుకే మౌనంగా ఉన్నా. నా నిజాయితీ నిరూపితమైన తర్వాతే మాట్లాడాలని నిశ్చయించుకున్నా" అంటూ కేజ్రీవాల్ మాట్లాడారు. ఆయన వెంట మనీష్ సిసోడియా సహా పలువురు ఆమ్ ఆద్మీ నేతలున్నారు.

# క్రీడలతోనే సమాజానికి స్ఫూర్తి..

**-ఆటలతో ఆదర్శాన్ని చూపిన ప్రజాప్రతినిధులు..**
**-ప్రజాప్రతినిధుల క్రీడోత్సవాలు ఘన విజయం..**
**-ప్రతినిధుల ఉత్సాహం యువతకు ఆదర్శం..**
**-శాప్ చైర్మన్ రవి నాయుడు..**

విజయవాడ, ఫిబ్రవరి 27:: రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సభ్యుల కోసం నిర్వహించిన రెండో విడత క్రీడా పోటీలు ఘన విజయాన్ని సాధించాయని శాప్ చైర్మన్ రవి నాయుడు తెలిపారు. నగరంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పోటీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లిన మీడియాకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. క్రీడా రంగాన్ని ప్రోత్సహించే దిశగా ప్రజాప్రతినిధులు స్వయంగా పాల్గొని కవరేజీ ఇవ్వడం అభినందనీయమన్నారు. స్పీకర్




అయ్యన్నపాత్రుడు సూచనలతో ఈ పోటీల ఆలోచన రూపుదిద్దుకుందని పేర్కొన్నారు. గత సంవత్సరం కంటే ఈ ఏడాది పోటీలు మరింత ఘనంగా జరిగాయని, మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రొఫెషనల్ క్రీడాకారుల్లా ఆడటం విశేషమన్నారు.

కబడ్డీ వంటి పోటీల్లో గాయాలు పట్టించుకోకుండా పాల్గొనడం క్రీడాస్ఫూర్తికి నిదర్శనమని తెలిపారు. పరుగు పందెంలో బుచ్చయ్య చౌదరి వంటి నేతలు ఉత్సాహంగా పాల్గొనడం ఆకట్టుకుందని, క్రీడల్లో గెలుపోటములు సహజమని చెప్పారు. ఈ పోటీలు తల్లిదండ్రులు, యువతకు ప్రేరణగా నిలిచాయని పేర్కొన్నారు. ముగ్గురు వైసీపీ ఎమ్మెల్సీలు కూడా పాల్గొనడం ఆనందదాయకమని, మరింత మంది పాల్గొంటే ప్రజలకు మంచి సందేశం వెళ్లేదన్నారు. క్రీడలను ప్రోత్సహిస్తామని చెప్పడం కంటే స్వయంగా పాల్గొని ఆదర్శంగా నిలవడం ముఖ్యమని వ్యాఖ్యానించారు. ఇదే ఉత్తేజంతో నియోజకవర్గాల్లోనూ క్రీడా పోటీలు నిర్వహిస్తూ ప్రతిభావంతులను గుర్తిస్తున్నామన్నారు. క్రికెట్ ఫైనల్ మ్యాచ్ అత్యంత ఉత్కంఠభరితంగా సాగిందని, నాదెండ్ల మనోహర్, అచ్చెంనాయుడు జట్లు అద్భుత ప్రదర్శన కనబర్చాయని తెలిపారు. వరుసగా రెండేళ్లు నాదెండ్ల మనోహర్ జట్టు విజేతగా నిలిచిందన్నారు.

సుభాష్, బొజ్జల సుధీర్ రెడ్డి, సుందరపు విజయ్ కుమార్ ఆల్‌రౌండర్ ప్రతిభ చూపారని వివరించారు. మొత్తం 13 విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. 70 ఏళ్ల వయసులో కామినేని శ్రీనివాసరావు కబడ్డీ విజేతగా నిలవడం ప్రత్యేకమన్నారు. కబడ్డీ, టగ్ ఆఫ్ వార్‌లో రఘురామకృష్ణరాజు జట్టు విజయం సాధించగా, క్యారమ్‌లో మంత్రి సుభాష్ విజేతగా నిలిచారని చెప్పారు. గద్దె రామ్మోహన్ అనేక విభాగాల్లో ప్రథమ స్థానాలు సాధించారని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించామని, రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నామన్నారు.

రాబోయే రోజుల్లో ఇందిరాగాంధీ స్టేడియం అభివృద్ధి, కాకినాడ, విజయవాడ, రాజమండ్రి, విశాఖపట్నం వంటి నగరాల్లో స్టేడియాల అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని తెలిపారు. అంతర్జాతీయ స్థాయి సదుపాయాలతో క్రీడా మౌలిక వసతులు ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. క్రీడలపై అవగాహన ఉన్నవారికి ఈ అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తుందని, విమర్శలను పట్టించుకోకుండా క్రీడా రంగానికి సేవలు కొనసాగిస్తామని రవి నాయుడు స్పష్టం చేశారు.

# ఆర్టీసీ లాజిస్టిక్ ద్వారా భద్రాచలం సీతారాముల కల్యాణ తలంబ్రాల బుకింగ్



నల్లగొండ ఫిబ్రవరి 27 : ఆర్టీసీ లాజిస్టిక్ ద్వారా భద్రాచలం సీతారాముల కల్యాణ తలంబ్రాలు బుక్ చేసుకోవచ్చని నల్లగొండ ఆర్ఎం కె.జానీరెడ్డి తెలిపారు. ఆర్టీసీ లాజిస్టిక్ రూపొందించిన గోడ పత్రికను ఇతర అధికారులతో కలిసి శుక్రవారం తన ఛాంబర్‌లో ఆయన ఆవిష్కరించారు. ఏప్రిల్ 27న భద్రాచలంలో సీతారాముల కల్యాణం నేపథ్యంలో ఏప్రిల్ 31వ తేదీ వరకు ఆర్టీసీ లాజిస్టిక్ బుకింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, సీతారాముల తలంబ్రాలు కావాల్సిన భక్తులు రూ.151 చెల్లించి ప్యాకెట్ బుక్ చేసుకోవచ్చన్నారు. వివరాలకు సూర్యాపేట/యాదగిరిగుట్ట డిపో పరిధిలోని భక్తులు 9154298695, మిర్యాలగూడ/కోదాడ డిపో పరిధిలోని భక్తులు 9154298693, దేవరకొండ/నల్లగొండ డిపోల పరిధిలోని భక్తులు 9154298694, అలాగే రీజియన్ పరిధిలో 9154298690 నంబర్లలో సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎంలు సుచరిత, భీంరెడ్డి, డీఎంలు రాంమోహన్ రెడ్డి, రమణ, మురళి కృష్ణ, సునీత, విజయకుమారి, శ్రీనివాస్ రావ్, లాజిస్టిక్ ఏటీఎం బద్రినారాయణ పాల్గొన్నారు.

# దొంగిలించిన సొత్తులో కొంత తిరిగిచ్చిన దొంగలు

## -చిమ్నా తండా చోరీ కేసులో ట్విస్ట్

ఖమ్మం, ఫిబ్రవరి 27:కారేపల్లి మండ లంలోని చిమ్నా తండాలో బుధవారం చోరీ జరిగింది. గురువారం రాత్రి దొంగిలించిన సొత్తులో కొంత ఇంటి ముందు ప్రత్యక్షమైంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాత కమలాపురం పంచాయతీ పరిధిలోని తండాకు చెందిన గుగులోత్ వీరు అనారోగ్యంగా ఉండడంతో భార్యతో కలిసి ఖమ్మం ఆస్పత్రికి వెళ్లారు. కుమారుడు ఇంటర్ పరీక్షలకు హాజరయ్యాడు. పరీక్షకు వెళ్లిన కొడుకు వస్తాడని ఇంటి తాళంచెవి బయట సీక్రెట్ ప్లేస్ లో పెట్టి వెళ్లారు. ఇంట్లోకి చొరబడ్డ దొంగలు తాళం తీసి సొత్తును ఎత్తుకెళ్లి అనుమానం రాకుండా తాళంచెవిని అదే చోట పెట్టి వెళ్లారు. రాత్రి ఇంటికి వచ్చిన వీరు బీరువా తీసి చూడగా అందులో ఉన్న నగదు, బంగారం చోరీకి గురైంది. తులం చెవి దిద్దులు, మూడు తులాల బంగారు గొలుసు, 30 తులాల వెండి, లక్షల నగదు దొంగలు ఎత్తుకెళ్లారని బాధితుడు కారేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ గోపి కేసు నమోదు చేసి గురువారం రాత్రి క్లూస్ టీం తో సంఘటనా స్థలాన్ని పరిశీలించి విచారణ ప్రారంభించారు. పోలీసులు వెళ్లిన తర్వాత అర్ధరాత్రి వేళ ఓ కవర్‌లో తులం బంగారు చెవి దిద్దులు, 30 తులాల వెండి, పదివేల నగదు కవర్‌లో పెట్టి దొంగలు వదిలి వెళ్లారు. పోయిన బంగారంలో మరో మూడు తులాల బంగారు గొలుసు, నగదు రికవరీ కావాల్సి ఉందని ఎస్ఐ తెలిపారు.

# సహస్రాధిక వ్యాస రచయిత జానమద్ది

తెలుగు భాష వికాసం కోసం అహర్నిశలూ శ్రమించి, అహరహం ఆలోచించి, నిరంతరం తపించిన సాహితీ తపస్వి జానమద్ది హనుమచ్ఛాస్త్రి. విజ్ఞాన సర్వస్వంగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా, ఎందరికో ఆదర్శప్రాయంగా, స్ఫూర్తి దాయకంగా, మార్గ నిర్దేశం చేశారు హనుమచ్ఛాస్త్రి.

జానమద్ది హనుమచ్ఛాస్త్రి 1926 జూన్ 5 న అనంతపురం జిల్లా రాయదుర్గం లో జన్మించారు.

జానకమ్మ , సుబ్రహ్మణ్యశాస్త్రి వీరి తల్లిదండ్రులు. ఎస్ఎ?సఎల్‌సీ తరువాత కొన్ని కారణాల వల్ల పై చదువులు చదవలేక పోయినా, ఉపాధ్యాయ శిక్షణ అనంతరం, ఉపాధ్యాయుడిగా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించారు. ఆ తరువాత ఆంగ్లంలోను, తెలుగులోను ఎంఏ పట్టాలు పొందారు. చాలా కాలం కడప డిగ్రీ కళాశాలలో ఆంగ్లోపన్యాసకులుగా పనిచేశారు. జానమద్ది యవ్వన దశలో రంగస్థల నటుడిగా కూడా రాణించారు. నాట్య కళాప్రపూర్ణ బళ్లారి రాఘవాచారితో పరిచయం ఏర్పడటం, నాటక రంగం మీద ఆయనకు ఇష్టం ఏర్పడడమే కాక రాఘవ సరసనే పాదుకా పట్టాభిషేకం నాటకంలో నటించారు. తర్వాత చంద్రగుప్త నాటకంలో జానమద్ది చంద్రగుప్తుడు తల్లి మురపాత్రను ఎంతో గొప్పగా పోషించారు. ఇలా రంగస్థల నటుడిగా కూడా తన ప్రతిభ కనబరిచారు.

స్కూళ్ల ఇన్ స్పెక్టర్ గా, జిల్లా విద్యావిషయక సర్వే ఆఫీసర్ గా, కళాశాలలో ఇంగ్లీష్ లెక్చరర్ గా నాలుగు దశాబ్దాలు పనిచేశారు.

కడప లో సి.పి.బ్రౌన్ స్మారక గ్రంథాలయ వ్యవస్థాపకులు. ట్రస్టును నెలకొల్పి, దాని మొదటి కార్యదర్శిగా అహర్నిశలూ పాటుపడి 10 లక్షల రూపాయల విరాళాలు సేకరించారు.

జానమద్ది కృషి కారణంగా బ్రౌన్ లైబ్రరీలో దాదాపు లక్ష గ్రంథాలు, 300 వరకు తాళపత్ర గ్రంథాలు, తెలుగు గ్రామాల స్థానిక చరిత్ర తెలిపే మెకంజీ కైఫీయత్తులు, బ్రౌన్ లేఖలు, రాతప్రతులు సమకూరాయి. బ్రౌన్ లైబ్రరీకి ఏటా ముప్పై లక్షల రూపాయల గ్రాంట్ ను ముఖ్య మంత్రి రాజశేఖర రెడ్డి తో మంజూరు చేయించుకొన్న ఘనత ఆయనది.

డాక్టర్ జానమద్ది ఆరు దశాబ్దాల తన సాహితీ ప్రస్థానంలో సహస్రాధిక వ్యాసాలను రాశారు. శతాధిక ప్రముఖుల జీవిత చరిత్రలను గ్రంథస్తం గావించారు. ఆయన రచన ప్రచురించని పత్రిక లేదనే ఖ్యాతి పొందారు. ఆకాశ వాణి కేంద్రాల నుంచి అనేక అంశాలపై 150కి పైగా ప్రసంగాలు చేశారు.

కరుణశ్రీ, బోయి భీమన్న, దాశరథి, పురిపండ అప్పలస్వామి, పుట్టపర్తి నారాయణాచార్యులు, శ్రీ శ్రీ, డా.బెజవాడ గోపాలరెడ్డి మొదలైన ప్రసిద్ధులైన సాహితీ వేత్తలతో ఆయనకు సాన్నిహిత్యం ఉండేది. కవి సమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణతో ఆయనకు స్నేహం ఉండేది.



(ఫిబ్రవరి 28.. జానమద్ది హనుమచ్ఛాస్త్రి వర్ధంతి..)

తెలుగు, ఆంగ్ల, కన్నడ దిన, వార, మాస పత్రికలలో ప్రచురితమైన దాదాపుగా 2500 వ్యాసాలు వీరి నిరంతరం సాహితీ సేవకు ప్రతిబింబాలు.

1964లో పదకవితా పితామహుడు తాళ్లపాక అన్నమయ్యకు, తాళ్లపాకలో గుడి కట్టించడానికి తాళ్లపాక గ్రామస్థులకు ప్రేరణనిచ్చి నఘలీకృతులయ్యారు. తాళ్లపాకలో ప్రసిద్ధి చెందిన అన్నమయ్య గుడికి ఆనాడు బీజం వేసింది జానమద్ది వారే. సర్వమత సౌభ్రాతృత్వంతో జీవిత యాత్ర సాగించిన ఆయన జాన్ అహ్మద్ శాస్త్రి గా పేరు గడించారు.

జానమద్దికి అనేక అవార్డులు లభించాయి. 1980లో బళ్లారి రాఘవ శతజయంతి పురస్కారం, కర్ణాటక రాష్ట్ర పురస్కారం, ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ పురస్కారం, 1988లో వావిలాల గోపాలకృష్ణయ్యచే పురస్కారం, 2003లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిచే సత్కారం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌తో సత్కారం,

లోకనాయక్ ఫౌండేషన్ సాహితీపురస్కారం, కవిత్రయ పురస్కారం, గుంటూరులో అయ్యంకి వెంకటరమణయ్య అవార్డు, అనంతపురం లలిత కళా పరిషత్ అవార్డు, ధర్మవరం కళాజ్యోతి వారి సిరిసి ఆంజనేయులు అవార్డు, కడప సవేరా ఆర్ట్స్ వారి సాహితీ ప్రపూర్ణ అవార్డు, మదనపల్లి భరతముని కళారత్న అవార్డు, తెలుగు విశ్వవిద్యాలయ ప్రతిభా పురస్కారం, ఢిల్లీ ఆంధ్ర సంఘం సత్కారం, అయ్యంకి వెంకటరమణయ్య పురస్కారం... ఇలా మూడు పదులకు పైగా సత్కార, పురస్కారాలను అందుకొన్నారు.

ఉడిపి పెజావరు పీఠాధిపతిచే 'ధార్మికరత్న' బిరుదు మొదలైన అనేక పురస్కారాలు ఇతనికి లభించాయి. శాస్త్రిగారి నిర్విరామ తెలుగు భాషా సాహిత్యసేవను గుర్తించి జ్ఞానపీఠ పురస్కార్ గ్రహీత డా.సి.నారాయణరెడ్డి ఆయనను 'బ్రౌన్‌శాస్త్రి' బిరుదుతో సత్కరించారు. తనకెన్ని సత్కారాలు జరిగినా ఈ బిరుదు తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందని చెప్పేవారు.

జానమద్ది హనుమచ్ఛాస్త్రి ఫిబ్రవరి 28,2014న మృతి చెందారు. అనారోగ్యంతో బాధపడుతూ కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.



-రామ కిష్టయ్య సంగన భట్ల,
9440595494

# ఉద్దేశ్య పూర్వకంగానే కర్ల రాజేశ్ రీ పోస్టుమార్టం ఆలస్యం

**మందకృష్ణ మాదిగ**
**-నిందితులను కాపాడేందుకే పోలీసుల ఎత్తుగడ**
**-ఎస్సీ కమిషన్ నోటీసులు ఇచ్చేదాకా కదలని పోలీసు యంత్రాంగం**
**-నివేదికను బట్టే తదుపరి కార్యాచరణ**
**-రాజేశ్ కుటుంబాన్ని పరామర్శించే తీరికలేని మంత్రి ఉత్తమ్**
**-పూర్తి న్యాయం జరిగేంత వరకు ఎమ్మార్పీఎస్ ఉద్యమం**

నల్గొండ, ఫిబ్రవరి 27:పోలీసులు ఉద్దేశపూర్వకంగానే కర్ల రాజేశ్ మృతదేహానికి రీ పోస్టుమార్టం చేసేందుకు ఆలస్యం చేశారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలో బీబీనగర్ ఎయిమ్స్ వైద్యులచే రాజేశ్ మృతదేహానికి రీ పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాజేశ్ మరణించిన వారం రోజులు లోపే రీపోస్టుమార్టం చేసినట్లయితే మృతికి గల కారణాలు స్పష్టంగా తెలిసేవన్నారు. కాలం గడిచే కొద్దీ మృతదేహం కుళ్లిపోయి ఒంటిపై ఉన్న గాయాలు కనపడకుండా పోతాయనే దురుద్దేశంతోనే వంద రోజులపాటు కాలయాపన చేశారని విమర్శించారు. జాతీయ ఎస్సీ కమిషన్ వంద రోజుల క్రితమే రీ పోస్టుమార్టం నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ పోలీసు యంత్రాంగం బేకాతరు చేయడం వెనుక కుట్ర దాగి ఉందన్నారు. కమిషన్ నోటీసులు ఇవ్వడంతో ఇప్పుడు పోలీసులు హడావిడిగా పోస్టుమార్టం నిర్వహించారని, ఇప్పటివరకు ఎందుకు మౌనంగా ఉన్నారో పోలీసులు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. నిందితులకు కొమ్ము కాయడానికేనని దుయ్యబట్టారు. పోలీసు అధికారుల కుట్రలు బహిర్గతం చేస్తామని, నివేదికలో కేవలం వాస్తవాలు మాత్రమే స్పష్టీకరించాలని, దానిని కూడా ప్రభావితం చేసేందుకు చూస్తే మాత్రం అన్ని ఆధారాలతో వారి కుట్రను బట్టబయలు చేస్తామని హెచ్చరించారు. బీబీనగర్ ఎయిమ్స్ వైద్యులు అందించే నివేదికను బట్టి తమ తదుపరి కార్యాచరణ ఉంటుందన్నారు. రాజేశ్ కుటుంబానికి పూర్తిస్థాయిలో న్యాయం జరిగేంత వరకు తమ పోరాటం ఆగదని తెలిపారు. వారానికి రెండు విడతలు కోదాడ, హుజూర్‌నగర్‌కు కలియతిరిగే రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి రాజేశ్ కుటుంబాన్ని పరామర్శించే తీరిక లేకపోవడం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేస్తూ చిలుకూరు ఎస్ఐ సురేశ్‌ని కాపాడేందుకేనన్నారు. ఎస్సీ, ఎస్టీ చట్ట పరంగానే రాజేశ్ తల్లికి ఉద్యోగం, పెన్షన్, ఇందిరమ్మ ఇల్లు కేటాయించారని అవి తమ ప్రభుత్వమే మంజూరు చేసిందని మంత్రి గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఏపూరి రాజు, కొండపల్లి ఆంజనేయులు, నరేశ్ మాదిగ పాల్గొన్నారు.



## ఇంజినీర్ ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్న జొమాటో ఫౌండర్.. కానీ, ఈసారి కొత్త రూల్స్

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 27: జొమాటో ఫౌండర్ దీపిందర్ గోయల్ త్వరలో టెంపుల్ అనే కొత్త వేరబుల్ డివైజ్‌ను తీసుకురానున్న సంగతి తెలిసిందే. టెంపుల్.. ఇదో స్టార్టప్ కంపెనీ. ఈ కంపెనీలో పని చేసేందుకు ఇంజినీర్లను తీసుకుంటున్నట్లు దీపిందర్ తన సోషల్ మీడియా ఖాతాలో వెల్లడించాడు. ఈ మేరకు ఒక ప్రత్యేక పోస్ట్ పెట్టాడు. వివిధ ఇంజినీరింగ్ విభాగాల్లో ఉద్యోగాల్ని భర్తీ చేయనున్నట్లు వెల్లడించాడు.

మెషీన్ లెర్నింగ్, కోడింగ్, న్యూరల్ డీకోడింగ్ వంటి అంశాల్లో ఇంజినీర్లు కావాలన్నాడు. అయితే, ఇక్కడే ఒక మెలిక పెట్టాడు. ఈసారి ఈ టెక్నికల్, ఎడ్యుకేషనల్ క్వాలిఫికేషన్స్‌తోపాటు కొన్ని ప్రత్యేక క్వాలిటీస్ కూడా ఉండాలన్నాడు. ఉద్యోగాలు కావాలనుకునే యువతలో అమ్మాయిలకైతే బాడీ ఫ్యాట్ 26 శాతం కంటే తక్కువగా, అబ్బాయిలకైతే 16 శాతం కంటే తక్కువగా ఉండాలన్నాడు. ఒకవేళ ఫిట్‌నెస్ పరంగా ఈ ప్రమాణాలతో లేనివారికి కూడా ఇంకో అవకాశం ఇచ్చాడు. మూడు నెలల ప్రొబేషన్ పీరియడ్ ఉంటుందని, ఆలోపు ఈ ఫిట్‌నెస్ సంపాదించవచ్చని కూడా దీపిందర్ వెల్లడించాడు.

# కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట బిఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా.




కరీంనగర్, ఫిబ్రవరి 27: (నేటినిజం ప్రతినిధి) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్ ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కార్మిక చట్టాల అమలులో నిర్లక్ష్యం,కనీస వేతనాల పెంపు లేకపోవడం, కార్మికుల సామాజిక భద్రతా హక్కుల పరిరక్షణలో లోపాలు వంటి అంశాలపై ఈ నిరసన ప్రదర్శన, ధర్నా కార్యక్రమం జరిగింది.. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పసుల శ్రవణ్ ,తొర్తి శ్రీనివాస్ మాట్లాడుతూబీడీ కార్మికుల హక్కులు కాపాడాల ని,బీడీ కార్మికుల వేతనాలు పెంచాలని,అన్ని రంగాల్లో కార్మిక చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని,ఆశ,అంగన్వాడీ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వేతనాల పెంపు భద్రతా పథకాలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.కార్మికులే దేశ ఆర్థిక వ్యవస్థకు మూ లం.కానీ ప్రభుత్వాలు పట్టించుకున్న పరిస్థితుల్లో లేవు, ఈపీఎస్ 95 పెన్షనర్లకు రూ 7500 లకు పెంచాలి, ఈ ఎఫ్ పి ఓ కనీస వేతన పరిమితిని పెంచాలని, కరీంనగర్లో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని డిమాండ్. చేశారు,ఈ కార్యక్ర మంలో బీడీ కార్మికులు,రైస్ మిల్ కార్మికులు, స్ట్రీట్ వెండర్స్, బి ఎం ఎస్ కార్యకర్తలు,బీడీ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రేణికుంట శంకర్,నక్క అరుణ్,ఆకుల తిరుపతి,మధుకర్, రాజే శం, సుమతి, స్వప్న,అనసూర్య, లక్ష్మీ, అనిత తదితరులు పాల్గొన్నారు.

# ఒలంపియాడ్ పరీక్షలలో శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతిభ



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 27: నేటినిజం (ప్రతినిధి): ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయిలో నిర్వహించినటువంటి ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ పరీక్షలలో 139 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యా సంస్థల ఏజీఎం ముద్ర కోల రాజు మాట్లాడుతూ ఐఎన్టిఎస్ఓ పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ రవీందర్ ఇన్చార్జిలు, ఓదెలు, దివ్య పూర్ణిమ ఎఓ శేఖర్, లావణ్య,సతీష్ ప్రశాంత్, ఉపాధ్యబృందం పాల్గొన్నారు.

# కోతి రాంపూర్ అంగన్వాడీ కేంద్రాల చైర్ పర్సన్‌లుగా కార్పొరేటర్ మాసం గణేష్, పడిశెట్టి వసంతలక్ష్మి భూమయ్య...




కరీంనగర్, ఫిబ్రవరి 27: (నేటినిజం ప్రతినిధి) కరీంనగర్ నగర పాలక సంస్థ కోతి రాంపూర్ పరిధిలోగల అంగన్వాడి కేంద్రాల చైర్ పర్సన్ లుగా కార్పొరేటర్ మాసం గణేష్, పడిశెట్టి వసంతలక్ష్మి భూమయ్యలను ఎన్నుకున్నారు. అంగన్వాడీల బలోపేతం , పర్యవేక్షణ కోసం స్థానిక కార్పోరేటర్ల ఆధ్వర్యంలో నూతన కమిటీని గురువారం రోజున ఏర్పాటు చేయడం జరిగింది. 39 డివిజన్ మాసం గణేష్ 9వ డివిజన్ పడిశెట్టి వసంత లక్ష్మి భూమయ్య ఈ కమిటీకి చైర్పర్సన్ గా వ్యవహరించనున్నారు. ఈ కమిటీలో ఏఎన్ఎం గర్భిణీ పిల్లల తల్లులు కిషోర్ బాలికలు సైన్స్ టీచర్ వివో ప్రతినిధి కమిటీ సభ్యులుగా , అంగన్వాడీ కార్యకర్త కన్వీనర్ గా కొనసాగనున్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి భోజనం ,ప్రీస్కూల్ పిల్లల ప్రీ స్కూల్ పిల్లల అవసరాల నిమిత్తం వారికి తగిన సహాయం చేయాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. కోతిరాంపూర్ ,పోచమ్మ వాడ అంగన్వాడి అంగన్వాడీ టీచర్లు కే స్వరూప కే శ్యామల పీ సరిత పాల్గొన్నారు.

# హుజురాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం గళం విప్పండి...

**-డంపు యార్డ్ ప్రతిపాదనను విరమించుకోవాలి..**
**-బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ..**

కరీంనగర్, ఫిబ్రవరి 27: (నేటినిజం ప్రతినిధి) హుజురాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి , సమస్యల పరిష్కారం కోసం గళం విప్పాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి బీజేపీ కౌన్సిలర్లకు సూచించారు. హుజురాబాద్ మున్సిపాలిటీ కి ఎన్నికైన నూతన కౌన్సిలర్ల ప్రమాణస్వీకారం గురువారం రోజున జరిగింది. ఈ ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడారు. హుజురాబాద్ పట్టణ అభివృద్ధి కోసం బిజెపి కౌన్సిలర్లు తమ వంతు కృషి చేయాలన్నారు. మున్సిపాలిటీ అధికార పగ్గాలు కాంగ్రెస్ కు పట్టణ అభివృద్ధి పట్ల తగిన చిత్తశుద్ధి లేదన్నారు. అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్ల అయినా హుజురాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ చేసిందేమీ లేదన్నారు. ప్రతిపక్ష స్థానంలో బిజెపి కౌన్సిలర్లే ప్రజలకు బాటగా నిలిచి , వారి సమస్యల పరిష్కారం , పట్టణాభివృద్ధి కోసం నిరంతర కృషి చేయాలన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం హుజురాబాద్ మున్సిపాలిటీ శివారులో సిరసపల్లి గ్రామం డంపు యార్డు ఏర్పాటు ప్రతి పాదన ను విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మూడు ఉమ్మడి జిల్లా పరిధిలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు సంబంధించిన మొత్తం చెత్తను ఇక్కడి ప్రాంతానికి తరలిస్తే హు జురాబాద్ భవిష్యత్తుకే ప్రమాదం తలెత్తే అవకాశం ఉందన్నారు. నేషనల్ హైవే కు, హుజురాబాద్ మున్సిపాలిటీ శివారులో,సిరసపల్లి గ్రామం వద్ద దంపు యార్డ్ ఏర్పాటు చేయడం సరికాదన్నారు. ప్రజల ను , హుజురాబాద్ భవితవ్యాన్ని దృష్టిలో ఉంచుకొని డంపు యార్డ్ ఏర్పాటును విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విరమించుకోకపోతే ప్రజా పోరాటం తప్పదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి హుజరా బాద్ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, కౌన్సిలర్లు కోలుగురి సుమలత సుమన్, దామెర అనూష, అనురాగ్ పంజాల మనోజ్ ,తూర్పాటి లక్ష్మి, దుర్గ రాజు, కొండ ప్రశాంతి మురళి జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్ ,జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు ,బిజెపి మాజీ కౌన్సిలర్లు పైళ్ల వెంకటరెడ్డి, నల్ల సుమన్ ,బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఐఎన్టిఎస్ పోటీ పరీక్షల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 27: నేటినిజం (ప్రతినిధి): వేములవాడ శ్రీ చైతన్య విద్యార్థులు ఐఎన్టీఎస్ వల్ల అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. వేములవాడ శ్రీ చైతన్య స్కూల్ నుండి ఐఎన్టీఎస్ ఓ పోటీ పరీక్షల్లో 231 మంది విద్యార్థులు బంగారు, వెండి పథకాలు పథకాలు గెలిచి, శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో వేములవాడ శ్రీ చైతన్య స్కూల్ నుండి అత్యధిక మంది విద్యార్థులు పథకాలు గెలుచుకున్నారు. ప్రిన్సిపాల్ సుదేష్ కుమారీ మాట్లాడుతూ పిల్లలకు ఒలంపియాడ్ ఎగ్జామ్స్ ఎలా ఉంటాయో ఇప్పటినుండి తెలియజేయడం శ్రీ చైతన్య విద్యా సంస్థలు విద్యార్థులకు అందిస్తున్న ఒక గొప్ప ప్రోగ్రాం అన్నారు. ఈ ప్రోగ్రాంలో పిల్లలు భవిష్యత్తులో ఇలాంటి కాంపిటీషన్ ఎగ్జామ్స్ లో ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంటారన్నారు. ముఖ్యంగా వేములవాడ శ్రీ చైతన్య నుండి 231 మంది విద్యార్థులు గెలుపొందడం అన్నది చాలా గర్వకారణంగా ఉందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం ముద్రకోల రాజు, అకాడమీకు కోఆర్డినేటర్స్ ప్రవీణ్,మమతా, ప్రిన్సిపాల్ సుదేష్ కుమారి, డిన్ అంజయ్య ప్రైమరీ ఇంచార్జ్ రజిత, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆకునూరి సుధీర్, పిటి సుధాకర్, మారుతి, కవిత, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేదల ఇండ్లను కూల్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పోటీ -కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్, ఫిబ్రవరి 27: (నేటినిజం ప్రతినిధి) ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా 4 కోట్ల ఇండ్లు నిర్మించిందనీ, మోదీ పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇచ్చే విషయంలో పోటీ పడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్లను కూల్చే విషయంలో పోటీ పడుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు.రేవంత్ రెడ్డి పనితీరు మారకపోతే రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజలే కూల్చేస్తారనీ అన్నారు.ఎన్నికల ముందు హామీలిచ్చి వాటిని ఎగ్గొట్టడంలో కేసీఆర్ ను మించి పోయారనీ మండిపడ్డారు. రైతు భరోసా ఇవ్వడం లేదనీ, మున్సిపల్ ఎన్నికలైపోగానే 'రైతు భరోసా' వేస్తామన్నారు కదా అని, ఇంతవరకు రైతుల ఖాతాలో ఎందుకు జమ చేయలేదన్నారు.రైతు భరోసా మూడు వాయిదాల పేరుతో రైతులకు రూ.27 వేల కోట్లు బాకీ పడ్డారన్నారు.కాంగ్రెస్, మజ్లిస్ ఒక్కటే పైకి డ్రామాలాడుతునాయన్నారు. ముస్లిం అంటే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటే ముస్లిం అని సీఎం చెప్పారు కదా, మరి ఒవైసీ, రేవంత్ రెడ్డిలకు ఎక్కడ చెడిందో చెప్పాలన్నారు. కాళేశ్వరం అవినీతిపై విచారణ జరిపించే దమ్ము కాంగ్రెస్ కు లేదని లేఖ రాయాలన్నారు.అప్పుడు కాళేశ్వరం అంశాన్ని కేంద్రం చూసుకుంటుందనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ కోలగని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు పలువురు కార్పొరేటర్ లు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com